జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం | 12 | జూన్ | 2025 | పేజీలు: 22

## కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను
# ప్రజల్లోకి తీసుకెళ్లాలి
పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2





## రైతు సంక్షేమంకు కాంగ్రెస్ ప్రభుత్వం
# కట్టుబడి ఉంది
విత్తనాలు అందిస్తాం, ఖాళీ జాగ లేకుండా పంటలు వేయాలి
దేశంలో ఉత్పత్తులు ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదగాలి
తెలంగాణ రైతాంగానికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు
రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర రైతులకు ఏ ఇబ్బంది లేకుండా రైతు సంక్షేమంకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం పందిల్ల గ్రామంలో మాందాటి వెంకట్ రెడ్డి పొలంలో ఏరువాక పౌర్ణమి ..మిగతా 2లో

## రైతుల అభ్యున్నతి రైతు సంక్షేమమే ధ్యేయంగా
# ప్రభుత్వ రాయితీలు
ఆయిల్ ఫామ్ సాగులో మెదక్ జిల్లా ఆదర్శంగా నిలవాలి
పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి
ఆయిల్ ఫామ్ సాగుతో స్థిరాదాయం పొందాలి..
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 11:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్,జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, ఏ డి ఏ సంధ్యారాణి, ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో వీరారెడ్డి,మండల వ్యవసాయ అధికారులు,ఆయిల్ ఫామ్ సిబ్బంది,రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా వుందని ఐ ఐ ఓ వి ఆర్ ఆయిల్ పామ్ పరిశోదన సంస్థ,పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధృవీకరించగా,2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరా లలో,2024-25 సంవత్సరంలో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం ..మిగతా 2లో



# పండగలా పాఠశాలల పునః ప్రారంభం జరగాలి
జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి జూన్ 11(ప్రజా జ్యోతి):** పాఠశాలల పునః ప్రారంభోత్సవం పండగ వాతావరణంలాగ జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బడి బాట, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, పాఠశాలల పునః ప్రారంభోత్సవ సందర్భంగా చేపట్టాల్సిన అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా పాఠశాలల్లోని ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పాఠశాల పరిసరాలు ..మిగతా 2లో

## ఉపాధ్యాయులు అంకిత భావంతో
# విద్యా బోధన చేయాలి
విద్యార్థుల భవితవ్యం ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుంది
జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 11 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల భవితవ్యం ఉపాధ్యుల చేతుల్లో ఉంటుందని, ఉపాధ్యాయులు అంకిత భావంతో పాఠాలు చెప్పి వారి భవితవ్యాన్ని ఉజ్వలం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం నుండి పాల్గొన్నారు పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో మండల ..మిగతా 2లో



## వృద్ధులు దివ్యాంగుల అర్జీలను సత్వరమే
# పరిష్కరించాలి
జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ జూన్11 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** వృద్ధులు, దివ్యాంగుల సమస్యలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి నెల మొదటి బుధవారం జరిగే వృద్ధుల, దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన రెండో బుధవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని 32 మంది ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ ..మిగతా 2లో

# వృద్ధులు దివ్యాంగుల అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా మొదటి బుధవారం తహాశీల్దార్ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమంలో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సంబంధింత అధికారులతో సమస్యలు తప్పక పరిష్కారమవుతాయని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ సంధర్భంగా ఒక వయో వృద్ధుడు తన కుమారుడు తనను ఇంటి నుండి గెంటేశాడని, తనను ఆదుకోవాలని కోరాడు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అర్హులైన దివ్యాంగులకు 5 శాతం కేటాయించాలని, డబుల్ బెడ్ రూం ఇళ్ళను కేటాయించాలని, ఆసరా పెన్షన్లను మంజూరు చేయాలని, పట్టణంలో దివ్యాంగులు చిరు వ్యాపారం చేసుకోవడానికి అర్జీ పెట్టుకుంటే మున్సిపల్ అధికారులు స్థలం లేదా షాపులు కేటాయించాలనే తదితర సమస్యల వినతీ పత్రాన్ని దివ్యాంగులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం, నగరపాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఆర్డీవో నవీన్, అర్బన్ తహాశీల్దార్ ఘన్సీరాం, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు జగపతిరావు, నస్కంటి నాగభూషణం, కోటేశ్వర్ రెడ్డి, అంజయ్య చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యా బోధన చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**

విద్యా అధికారులు, మ్యాథమటిక్స్ ఉపాధ్యాయులు, క్లస్టర్ హెడ్మాస్టర్లతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విద్యార్థి అయిన మ్యాథమాటిక్ బాగా నేర్చుకుంటే మిగిలిన సబ్జెక్టుల్లో బాగా రాణించి విజయం సాధిస్తాడని, మ్యాథమెటిక్ సబ్జెక్టు ప్రాధాన్యతను వివరించారు. వనపర్తి జిల్లాలో గత గత సంవత్సరం 10 వ తరగతి ఉత్తీర్ణతలు రెండు శాతం మెరుగు పరుచుకొని 89 శాతం శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కానీ రాష్ట్రవ్యాప్తంగా చూస్తే రెండు స్థానాలు పడిపోయి చివరి నుంచి నాలుగో స్థానంలో వనపర్తి జిల్లా నిలబడిందని తెలిపారు. అంటే ఇతర జిల్లాలు మనకంటే ఎక్కువ కష్టపడి ముందుకు పోతున్నాయి అనే విషయం స్పష్టమవుతుందన్నారు. జిల్లాలో అత్యధికంగా మ్యాథమాటిక్ సబ్జెక్టులోనే ఫెయిల్ అయ్యారని గుర్తుచేసారు. అందుకే ఈసారి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రణాళిక ప్రకారం జూన్ 16న పదవ తరగతిలో ప్రవేశించి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ లో ఒక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దాని ఆధారంగా మ్యాథమెటిక్స్ లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి జూన్ 23వ తేదీ నుంచి ఆగస్టు 25 వరకు 45 రోజులు ప్రతిరోజు సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. తిరిగి ఆగస్టు నెలలో మరోసారి మ్యాథమెటిక్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దాని ఆధారంగా విద్యార్థుల పురోగతి తెలుస్తుందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో విద్యకు చిరునామాగా వనపర్తి జిల్లా ఉండిందని, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు ఉన్నాయని కానీ ప్రస్తుతం విద్యాపరంగా వనపర్తి వెనుకబడిపోతుందని ఇందుకు ప్రధాన కారణం ఉపాధ్యాయులు అంకితభావంతో బోధించకపోవడమేనని అవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ముఖ్యంగా మ్యాథమెటిక్స్ లో ఐదు నుంచి 10 విద్యార్థుల కంటే ఎక్కువ మంది ఫెయిల్ కావడానికి వీలులేదని ఆదేశించారు. మంచి ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను సన్మానం చేస్తామని, మ్యాథమెటిక్స్ లో ఎక్కువమంది ఫెయిల్ అయిన ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ గని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎగ్జామ్స్ గణేష్, ఎంఈఓ లు మ్యాథమెటిక్స్ ఫోరం టీచర్లు, క్లస్టర్ హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతి రైతు సంక్షేమమే ధ్యేయంగా

# ప్రభుత్వ రాయితీలు



**మొదటి పేజీ తరువాయి...**

జరిగినది.ఇప్పటివరకు1545 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది.అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగినది. తెలిపారు.ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై 11,001/- రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ, అంతర పంటల సాగు కొరకు ఎకరాకు సంవత్సరానికి రూ.4,200/- చొప్పున మొత్తంగా రూ.16,800/- రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును.ఆయిల్ ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని రైతులు నష్టపోవడం జరగదని అందుచేత రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు.శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో బానోత్ బోని,భానోత్ రవి 7:30 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు ఉద్యానవన,వ్యవసాయ శాఖ తరపున వారిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు.జిల్లావ్యాప్తంగా రైతులు అత్యధిక శాతంలో వరి పండిస్తారని, పంట మార్పిడి చేయకుండా వరి పండించడం వల్ల దిగుబడిలో వ్యత్యాసాలు వచ్చి రైతులకు ఆశించిన ఆదాయం ఉండదన్నారు పంట మార్పిడి చేపట్టినట్లయితే భూమి సారవంతమై ఆదాయాలు మెండుగా ఉంటాయన్నారు.రైతులందరూ ఆయిల్ ఫామ్ పై మొగ్గు చూపాలన్నారు,ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ మొక్కలతో పాటు,డ్రిప్ సిస్టం,ఆయిల్ ఫామ్ నిర్వహణకు సబ్సిడీ అందిస్తుందన్నారు.

రత్నాపూర్ గ్రామంలో రైతులు 7:30 ఎకరాల ఆయిల్ ఫామ్ గాను 428 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇందుకుగాను 02 లక్షల 90 వేల రూపాయల సబ్సిడీ మూడు సంవత్సరాల్లో మంజూరు అవుతుందన్నారు. ఆయిల్ ఫాం సాగుకు ఒక ఎకరాకు లక్షన్నర నికర ఆదాయం చేకూరుతుందన్నారు.ఇదేవిధంగా ఏడెకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే10 లక్షల ఆదాయం ఆశాజనకంగా చేకూరుతుందన్నారు. ఆయిల్ ఫాం పంటకు పాడు చేసే విధంగా ఏ ఇతర జంతువుల బెడద ఉండదని తెలిపారు. ఇప్పుడు వేసిన ఆయిల్ ఫామ్ పంటను మూడు సంవత్సరాలు జాగ్రత్తగా కాపాడుకుంటే నాలుగో సంవత్సరం నుంచి మంచి గిట్టుబాటు ధర ఆదాయం చేకూరుతుందన్నారు.

ఆయిల్ ఫాం పంటను జిల్లాలో అధిక మొత్తంలో సాగు చేయాలని,మండల వ్యవసాయ అధికారులు రైతుల దగ్గరకు వెళ్లి ఆయిల్ పంట యొక్క పూర్తి వివరాలను రైతులకు అవగాహన చేయడం జరుగుతుందని తద్వారా రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి అన్నారు.రైతుల అభ్యున్నతి రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకొని సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేస్తూ ముందుకు పోవాలన్నారు మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి లాభం పొందవలసిందిగా కలెక్టర్ సూచించారు.

వ్యవసాయ విస్తరణ అధికారులు,లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ ఎం.డి,వీరా రెడ్డి,మేనేజర్ కృష్ణరావు,ఆర్డీవో మైపాల్ రెడ్డి,ఎమ్మార్వో కమలాద్రి చారి,మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు,మండల అధికారులు,రత్నాపూర్ గ్రామస్తులు,రైతులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# పండగలా పాఠశాలల పునః ప్రారంభం జరగాలి

**మొదటి పేజీ తరువాయి...**

పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య నోటు పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల ఆవరణలో, గదుల పైన నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలు ఉండటంతో దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుందని, విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో మరమ్మతు పనులు, కిచెన్ షెడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో ట్యాంకులను క్లోరినేషన్ చేసి త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో బియ్యాన్ని పరిశీలించి నాణ్యతతో కూడిన బియ్యాన్ని మాత్రమే వాడుకోవాలని అధికారులకు సూచించారు. బియ్యంలో ఏదైనా లోపం ఉంటే తిరిగి ఇచ్చేసి మంచి బియ్యంను తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

బడి ఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండాలి: జిల్లా కలెక్టర్ బడి ఈడు పిల్లలందరిని పాఠశాలల్లో చేర్పించే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆరు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులను అంగన్వాడిలో చేర్చుకోవాలని అదేవిధంగా ఆరు సంవత్సరాలు దాటిన పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా దానికి అనుగుణంగా విద్యా బోధన సాగే విధంగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పాఠశాలలను సందర్శించి తనిఖీల నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, డిఆర్డిఓ శ్రీనివాస్, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ జయసుధ, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మొదటి పేజీ తరువాయి...**



సందర్భంగా బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఎడ్లతో నాగలి పట్టి దుక్కి దున్ని రైతులతో కలిసి పెసర విత్తనాలు చల్లారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏరువాక పౌర్ణమి రోజున రైతులు దుక్కి దున్ని విత్తనాలు వేస్తారన్నారు.

రైతులు ఒక్క గుంట కూడా బీడు లేకుండా వరి, మొక్కజొన్న , ఆయిల్ ఫాం ఇతర ఏదైనా పంటలు వేయాలన్నారు. రైతులు ఎక్కడ ఖాళీ జాగా బీడు లేకుండా చూడాలన్నారు. రైతులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం, మద్దతు ధర అందిస్తున్నాం అన్నారు. ఈసారి మంచి వర్షాలు పాడి పంటలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రం దేశంలో ఉత్పత్తులు ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ

అందుకు రైతుల శ్రమ ప్రకృతి సహకారం అవసరం అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అన్ని రాజకీయ మిత్రులు అధికారులు ఎక్కడ ఖాళీ స్థలం లేకుండా చూసుకోవాలన్నారు.

విత్తనాలు వేసుకునే శక్తి లేని వారికి మా కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

మేము విత్తనాలు అందిస్తాం మీరు ఖాళీ జాగా లేకుండా పంటలు వేయాలన్నారు. హుస్నాబాద్ లో గత మూడు రోజుల పాటు రైతు మహోత్సవం కార్యక్రమం జరిగిందని ఈ ప్రాంత రైతాంగానికి వ్యవసాయ విధానాలు పద్ధతులు పై మూడు రోజుల కాన్ఫరెన్స్ జరిగిందన్నారు. పంటలు, యాంత్రీకరణ తదితర అంశాలపై రైతులు అవగాహన చేసుకున్నారన్నారు. ఈ

కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కూకట్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులుగా నియమితులైన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకుని, పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కష్టపడి పనిచేసి పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు రమేష్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చైర్మన్ పుష్పారెడ్డి, కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శివ చౌదరి, రమణ తదితరులు ఉన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో చండీ హోమం

**అమ్మవారికి వెండి తొడుగులు అలంకరణ, ప్రత్యేక పూజలు**

**పాల్గొన్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి): పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవం చివరి రోజు బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు చండీ హోమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులకు ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు పరమేశ్వర్ శర్మ ఘన స్వాగతం పలికారు. కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, కంది తిరుపతిరెడ్డి, చిత్తారి రవీందర్, ఆకుల వెంకట్, అయిలేని శ్రీనివాస్ రెడ్డి దాతలు అందించిన 6 లక్షల 60 వేలతో 6 కిలోల వెండి తొడుగులు అమ్మవారి భుజములకు అలంకరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని అన్నారు. వైశాఖ పౌర్ణమితో ప్రారంభమైన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర జేష్ఠ పౌర్ణమి బుధవారం సాంప్రదాయంలో భాగంగా గౌడ కులస్తులు అమ్మవారి, స్వామివారి బాసికాలు విప్పడంతో ముగిసింది. అనంతరం వాసవి మాత అన్నపూర్ణ సేవాసమితి మా డిశెట్టి హేమలత దేవయ్య ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. జాతరలో సేవలు అందించిన ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గౌడ్, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ, మునిసిపల్ శాఖ, ఆరోగ్యశాఖ, డిప్యుటేషన్ పై పనిచేసిన దేవాదాయ శాఖ ఉద్యోగులకు ఆలయ ఈవో కిషన్ రావు ధన్యవాదములు తెలిపారు.



## పట్టణ కేంద్రంలో క్రైస్తవ ఉపవాస ప్రార్థనలు



హుస్నాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్ లో బుధవారం ప్రపంచశాంతి, భారతదేశంలో క్షేమం గురించి క్రైస్తవ సహోదరులు 12 గంటల ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల క్షేమం, అనేక సమస్యల నిమిత్తము ప్రార్థించడం జరిగిందని హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోలమన్ రాజు తెలిపారు. వర్షాలు సకాలంలో కురిసి రైతులు, ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు వెల్లడించారు. ఈ ప్రార్థన కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వల్లపు రాజు, సత్యానందం, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పాండు, పాస్టర్ ఆదం బెన్నీ, హుస్నాబాద్ మండల పాస్టర్ల అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, పాస్టర్ ఇసాక్, పాస్టర్ మోసెస్, పాస్టర్ సామిల్ రెడ్డి, పాస్టర్ దేవిడ్, పాస్టర్ ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ.వీరాంజనేయ స్వామి ఆలయంలో ఏరువాక పౌర్ణమి సంబరాలు..

**ఏరువాక సాగాలి.. మంచిగా పంటలు పండాలి**

**ఏరువాక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు**

**శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పశు వులకు,వాహనాలకు ప్రత్యేకమైన పూజలు పూజలు**





చౌడాపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 11 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో ఉన్న శ్రీ.వీరాంజనేయ స్వామి ఆలయం దగ్గర సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఏరువాకతో మండలంలో మంచిగా పంటలు పండాలని రైతుల కష్టాలు తీరాలని పలువురు రైతులు అన్నారు.మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని వేద పండితులతో కలిసి పశు వులకు,వాహనాలకు ప్రత్యేక పూజలు చేసి ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..మండల కేంద్రంతో పాటు నియోజకవర్గంలో మంచిగా వర్షాలు కురిసి వ్యవసాయం సుభిక్షంగా సాగాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.తెలంగాణలో వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చే వారి సంఖ్య నానాటికి తగ్గిపోతుందని కొంత మంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సమాజంలో వ్యవసాయం చేసే వారికి ప్రోత్సాహం కరువైతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట



రాయపోల్ జూన్ 11 ప్రజా జ్యోతి అమ్మమాట అంగన్వాడి బాట అని, అంగన్వాడి బడిబాటలో పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించడం జరిగిందని అంగన్వాడి టీచర్లు ఆగమ్మ,రేఖ, పద్మ సంతోష అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు గ్రామంలో తల్లిదండ్రులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ, ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అవగాహన కల్పించారు. బాడిబాటలో భాగంగా టీచర్లు రెండున్నర నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి వారిని కేంద్రాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు గౌరవం లభిస్తాయని బాల్య దశ నుంచే పిల్లలకు విద్య, వినయం, క్రమశిక్షణ వంటివి నేర్పించాలని అప్పుడే పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికిహోదిదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాధవి, ఆశ కార్యకర్తలు యాదమ్మ, భాగ్య లక్ష్మి,రజిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి బడిబాట కార్యక్రమం

**ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం**

**మోమిన్ పేట్ మండల విద్యాధికారి బి మల్లేశం**



మోమిన్ పేట్ జూన్ 11 (ప్రజా జ్యోతి మోమిన్ పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో వెల్సుల్ హై స్కూల్ సిబ్బంది దుర్గం చెరువు గ్రామంలోమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడిబాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మోమిన్పేట్ మండల విద్యాధికారి బి మల్లేశం పేర్కొన్నారు బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఈరోజు దుర్గం చెరువు గ్రామంలో ఇంటింటికి సర్వేలో ఉపాధ్యాయులతో పాటు మండల విద్యాధికారి డి మల్లేశం ప్రత్యేకంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి బి మల్లేశం సమక్షంలో గ్రామం నుంచి వివిధ ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జైన్ కావాలని అన్నారు ప్రభుత్వ బడులలో బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్యావంతులై పోటీ పరీక్షలలో నెగ్గిన నిష్ణాతులై న వాళ్లే బోధిస్తారని విద్యార్థుల చదువు విషయంలో ఉపాధ్యాయులు బాధ్యతతో ఉంటారని పి టీఎం సమావేశాలలో ఎప్పుడైనా సరే తమ పిల్లల చదువు విషయంలో ఉపాధ్యాయులను కలిసి అడగవచ్చు అని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ బోధిస్తారని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు రెండు జతల యూనిఫామ్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులకు విద్యార్థులను పంపించాలని తల్లిదండ్రులు విలువైన డబ్బులను ఆదా చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బెల్సుల్ ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి సుమలత శకుంతల సోయా బ్ ఉపాధ్యాయ బృందంబృందం అంగన్వాడీ టీచర్స్ మంగమ్మ రాములమ్మతదితరులు పాల్గొన్నారు

# అమ్మ మాట అంగన్వాడి బాట



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 11 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో అంగన్వాడి ఫస్ట్ సెంటర్,సెకండ్ సెంటర్ ఇన్చార్జి పుష్ప ఆధ్వర్యంలో బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమన ఇంట్లో తల్లులు చెబితే పిల్లలు వింటారు అదేవిధంగా అంగన్వాడి సెంటర్లో టీచర్లు బోధిస్తే ఆట,పాటలు కూడా పిల్లలు వినాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దస్తగిరి,ఏఎన్ఎం పుష్ప,అంగన్వాడి చిన్నారుల తల్లితండ్రులు,సత్యమ్మ చిన్నారుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఘనంగా ట్రాక్టర్ రివర్స్ పోటీలు



**యలాల్ జూన్ 11 ప్రజా జ్యోతి** ప్రతి రైతుకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఏరువాక పౌర్ణమి సందర్భంగా తన తండ్రి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలను నేడు ఘనంగా నిర్వహించబోతున్నట్లు పోటీనిర్వాహకులు పవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేటి ఉదయం 11 గంటలకు యాలాల మండలం చెన్నారం గ్రామంలో ఈ ట్రాక్టర్ రివర్స్ పోటీలను నిర్వహించబోతున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులను అందిస్తున్నామన్నారు. మొదటి రెండవ బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్ ట్రాలీతో నిర్దేశించిన ప్రదేశం వరకు రివర్స్లో ఎవరైతే తక్కువ సమయంలో చేరుకుంటారో వారిని విజేతగా ప్రకటించడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొని గెలుపొందాలని ఆత్రుత కల ఔత్సాహికులు ఎంతమంది అయినా ఈ పోటీల్లో పాల్గొనవచ్చు అన్నారు. పెద్ద ఎత్తున రైతు సోదరులు యువకులు, కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరుతున్నామన్నారు

# సిఐ పదోన్నతి పొందిన వెంకట్ రెడ్డి కి సన్మానించిన యువత



**సిర్గాపూర్ జూన్ 10(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి సీఐ గా పదోన్నతి పొందినందుకు బుధవారం నాడు సిర్గాపూర్ గ్రామ యువకులు బుధవారం వెంకట్ రెడ్డిని యూత్ సభ్యులందరు కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నర్సా గౌడ్, రమేష్, ప్రేమ్, అంబాదాస్, సురేష్, చింటూ, సాయికుమార్, రాములు నాయక్, గ్రామ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం

**ఈనెల 27న సిపిఐ జిల్లా మహాసభలు**

**హాజరుకానున్న సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి**

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేశ్**



**హుస్నాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి):** నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) నాడు దేశ స్వాతంత్ర్యం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, తెలంగాణలో నిజాం నవాబుల రాజకార్ల చెరనుంచి వెట్టి చాకిరీ బానిసత్వం నుండి విముక్తి చేసింది సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం చేసి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐకే దక్కిందని అంతేకాకుండా ఏడారిగా మారిన వెనుకబడిన తెలంగాణలో త్రాగు సాగునీరు నిధులు ఉద్యోగాల నియామకాల కోసం అవిశ్రాంతంగా శ్రమించిందని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ప్రజలకు విద్య, వైద్యం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం గ్రామల్లో ప్రజలకు ప్రభుత్వాలు మౌలిక సదుపాయాల కోసం అనేక ప్రజా పోరాటాలు సమరశీల ఉద్యమాల ద్వారా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిపిఐ అగ్రభాగాన నిలిచిందన్నారు.

బుధవారం నిర్వహించిన హుస్నాబాద్ పట్టణంలోని 5 వార్డు సమావేశంలో గడిపె మల్లేశ్ మాట్లాడుతూ జూన్ 27న జరిగే సిపిఐ జిల్లా మహాసభల జయప్రదం కోసం ఈనెల 12న అహ్వాన సంఘం ఏర్పాటు జరిగిందని, ఇందుకోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ హాజరవుతున్నారని పేర్కొన్నారు.

జిల్లా మహాసభల జయప్రదం కోసం మండలంలోని సిపిఐ శ్రేణులు కదిలి కలిసి రావాలని గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల నాయకులు దండుగుల ఎల్లయ్య, నాయకురాల్లు రోళ్ళ భాగ్యలక్ష్మి, శబనా, ఎగ్గోజు వసంత, గోర్ల రాజవ్వ, సుదుల గిరివాణి, మౌటం కనుకవ్వ, సమ్మేట పుష్పాలత, కొమ్ముల జమున, ఉల్లేంగుల శారద, కోమ్ముల జ్యోతి ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట.

**చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేశ్వరమ్మ**



**ధారూర్ జూన్ 11(ప్రజా జ్యోతి )** చిన్నారుల సంఖ్య పెంచే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళిక వారం రోజుల పాటు కార్యక్రమాలు అంగన్వాడి కేంద్రాలను బలోపేతము చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమ్మ మాట అంగన్వాడి బాట పేరుతో ప్రత్యేక కార్యక్రమలు నిర్వహిస్తున్నామని వికారాబాద్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేశ్వరమ్మ,అన్నారు. పరిధిలోని నాగసముందర్ గ్రామంలో నిర్వహించిన అమ్మ మాట - అంగన్వాడి బాట.కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ....విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ముందుకు సాగుచున్నాము ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బడిబాట తరహాలో అంగన్వాడి టీచర్లు గ్రామాల్లో పర్యటించి కేంద్రాల ద్వారా అందే సేవల పై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాము కేంద్రాల్లో పిల్లలను ఎన్రోల్మెంట్ చేస్తున్నాము అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేస్తున్నాము ప్రభుత్వము ఇస్తున్న సౌకర్యాలు తీసుకుంటున్న శ్రద్ధ పౌష్టికాహారము తదితర వంటి సౌకర్యాలు కల్పిస్తున్నాము ఈ ర్యాలీలో సంఘాలు మరియు తల్లిదండ్రులు 3 నుండి 5 సంవత్సరాల పిల్లలు మరియు అధికారులు ప్రజాప్రతినిధులు సమీక్ష సమావేశాలు నిర్వహించారు.బెల్లు కొట్టాలి ఎగ్ బిరియాని స్వీట్ ఇచ్చినాము.గృహ సందర్శనలు చేసి పిల్లలని ఎన్రోల్మెంట్ చేయించాము.చిన్నపిల్లలతో అంగన్వాడి స్లొగన్స్ తో ర్యాలీ చేసాము.కొత్తగా ఎన్రోల్మెంట్ అయిన పిల్లలకి వెల్కమ్ చెప్పామని అన్నారు.ఈకార్యక్రమంలోసూపర్వైజర్ శాంత, అంగన్వాడి టీచర్లు చంద్రకళ, భాగ్య,జగదీశ్వరి,అల్లాపూర్ సావిత్రి ధారూర్ అంగన్వాడీ టీచర్స్ అనురాధ, భ్రమరాంబ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొలాల నుంచి రోడ్డు వెయ్యవద్దు

**రైతుల పొలాలనుంచి రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్ ను రోడ్డు వేయకుండా అడ్డుకున్న రైతులు**



**మనోహరాబాద్, జూన్ 11( ప్రజా జ్యోతి)** రైతుల పొలాల నుండి ఏలాంటి సమాచారం లేకుండా మట్టి పోస్తున్న రోడ్డుని అడ్డుకున్న రైతులు. ఈ ఘటన మనోహారాబాద్ మండలం కొనాయపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని మనోహరాబాద్ కొనాయపల్లి, ఘనపూర్ గ్రామ చివర్లలో ప్రభుత్వం గతంలో 210 ఎకరాలపైగా ప్రభుత్వ భూమిని పరిశ్రమల కోసం తీసుకోవడం జరిగింది. దీంతో ఘనపూర్ నుండి కోనాయపల్లి గ్రామ శివారు వరకు 24 ఫీట్ల వెడల్పుతో రోడ్డు సాంక్షన్ కావడం జరిగింది. కానీ కోనాయపల్లి శివారులో రైతుల పొలాలకు వెళ్లే మట్టి రోడ్డును బుధవారం కాంట్రాక్టర్,గాని అధికారులు గానీ రైతులకు ఎలాంటి సమాచారం అందించకుండా మట్టిని పోయడం జరిగింది. దీంతో వెంటనే అక్కడున్న రైతులు రోడ్ పైన పోస్తున్న మట్టిని అడ్డుకున్నారు. మా పొలాల గుండా దారిని పోయడంతో మేము నష్టపోతున్నామని. అధికారులు వెంటనే స్పందించి మాకు నష్టపరిహారం కలిపించిన తర్వాతనే ఇక్కడి నుండి రోడ్డు వేయాలంటూ కాంట్రాక్ట్ ర్ సిబ్బందిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉమ్మడి మండలం పంచాయతీ అధికారి పీర్ ఏ ఈ మధుసూదన్ వివరణ కోరగా, రోడ్డు సాంక్షన్ కావడం నిజమే కానీ, రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. కాంట్రాక్టర్ రోడ్డు పనిలో మాకు తెలుపకుండానే పనులు మొదలుపెట్టారని అన్నాను. వెంటనే అధికారులు స్పందించి రైతులకు నష్ట పరిహారం చెల్లించిన తర్వాతనే రోడ్డు వేయాలంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లేదంటే ఇక్కడి నుండి రోడ్డు వేసేది లేదంటూ తేల్చివేశారు.

# రాపోలులో దారుణం

## వృద్దురాలి హత్య, మరో వ్యక్తి కి తీవ్ర గాయాలు..

## నిందితులను అదుపులో కి తీసుకొన్న పోలీసులు రిమాండ్ కు తరలింపు





**పరిగి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** రాపోల్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రక్త గాయాలతో 108 అంట్యులెన్స్ లో పరిగి ప్రభుత్వ హాస్పత్రికి తిసుకొని రావడం జరిగింది అని మాకు తెలియజేయడంతో మేము అక్కడికి వెళ్ళి డాక్టర్ ని అడగగా ఒక వృద్ధురాలు పేరు గండు నర్సమ్మ,(60) చనిపోయింది అని తెలిసిందని, అమే కొడుకు గండు రాజేందర్( 42 ), వృతి ప్రభుత్వ ఉపాద్యాయూడు తీవ్ర రక్త గాయాలతో హాస్పత్రి లో కి వచ్చాడని తెలిపారు. అతని వాంగ్మూలం రికార్డు చేసుకొని, మెరుగైన చికిత్స కు హైదరాబాద్ కు తరలించారని, అతని వాంగ్మూలం ఆదరంగా ఎఫ్ఐఆర్:167/2025 నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించడం జరిగిందని డియస్పి తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందుతుడు రాపోలు గ్రామానికి చెందిన వపొట్టి రామ్ చరణ్ ను విచారించగా నిందుతుడు గుండు రాజేందర్ భార్య యొక్క చిన్నాన్న కొడుకు అవుతాడని, అప్పుడప్పుడు పిర్యాడిదారుని ఇంట్లో తన రోజు వారి ఖర్చులకోసం దొంగతనలు చేసేవాడని, అట్టి డబ్బులని తన స్నేహితులతో జల్సా ఖర్చులు చేసేవాడు. పిర్యాఉదారుడు నిందుతుని తండ్రి ప్రభాకర్ ఇద్దరు రోజు నిందితుని ఇంటికి వచ్చి తాగి ఇతన్ని వాళ్ళ అమ్మను ఉద్దేశించి తిదూతుండేవాడని అన్నారు. ఈ క్రమంలో దాడి జరిగిన రాత్రి పిర్యాడిదారుని ఇంటికి దొంగతనా నికి వెళ్ళగా రాజేంందర్ మేల్కొని ఉండి అతన్ని చూసి అరవగా, చరణ్ పారిపోయి వెళ్ళి వాళ్ళ స్నేహితులైన గండు చంద్రశేఖర్ అలియాస్ బన్నీ (19) తోపాటు ఇంకొక వ్యక్తి తో జరిగిందిని చెప్పాడు. ఎలాగో రాజేందర్ అతన్ని చూశాడు కనుక ఊర్లో వాళ్ళకి చెప్పి నా విలువ తీస్తాడు అనుకోని అతన్ని తిట్టడం కూడా మనసులో పెట్టుకొని నిందుతుడు పేర్యాడిదారున్ని చంపుదామని నిర్ణయించుకొని, అతని స్నేహితులకి చెప్పడంతో వారు అతన్ని ప్రోత్సహిచడంతో, చరణ్ వాళ్ళ ఇంట్లో కి వెళ్ళి కత్తి తీసుకోని వచ్చి రాజేందర్ ఇంట్లోకి వెనక నుండి వెళ్ళి అతను పడుకొని ఉండగా కత్తితో, ఇనుప రోడ్, రాయి తో దాడి చేశాడు. వెంటనే రాజేందర్ మేల్కొని అరవడం తో అక్కడే వంట రూమ్ లో పడుకున్న వాళ్ళ అమ్మ వచ్చి అడ్డుపడగా ఆమెను కూడా చరణ్ కత్తి తో పొడిచి కాలుతో తన్నడం తో ఆమె స్పృహతప్పి పడిపోయింది, ఇదే సమయంలో రాజేందర్ ఇంట్లో నుండి బైటకి వెళ్ళి చుట్టుపక్కల వాళ్ళని నిద్రలేపుతుండగా నిందుతుడు చూసి భయపడి అక్కడనుండి పారిపోయి, దారిలో అతను ఉపయోగించిన కత్తి, రాయి ఇనుప రాడ్డు సాక్షాదరాలను తారుమారు చేయడానికి ఒక బావిలో పడేయగా విరిగిన కత్తి, తోపాటు రక్తంతో తడిచిన టవల్ బావి ఒడ్డున పడ్డాయి, మిగతావి బావిలో పడ్డాయి. తర్వాత ఇదంతా తన స్నేహూతలకు చెప్పగా వారు ఇతన్ని కాపాడడానికి సాక్షాదరాలను రూపుమాపడానికి సహకరించారని మా యొక్క దర్యాప్తులో తెలిసింది. బుధవారం పోలీసులు ఏ1, ఏ2 లను పట్టుకొని రిమాండ్ చేసి, అలాగే సిసిఎల్ త్వరలో పట్టుకొని తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# హాజీపూర్ లో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుక



**యాలాల్11 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలో హాజీపూర్ గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగ ను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు గ్రామ శివారులోని గుం ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి తమ ఎద్దుల ,లను గుడి చుట్టూ తిప్పుతూ ప్రదక్షిణలు చేశారు. అదేవిధంగా గ్రామ టిఆర్ఎస్ నాయకుడు రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..ఇది చాలా పురాతన ఆలయం ప్రతి ఏటా ఏరువాక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని రైతులు గ్రామస్తులు ఈ ఆలయాన్ని గ్రామస్తులు ఆయురారోగ్యాలతో అందరూ బాగుండాలని కోరుతూ సందర్శించుకుంటామని ఆయన చెప్పడం జరిగింది

# ఘనంగా బషీరాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు జగన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలియజేసిన మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు

## మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, రాఘవేందర్



**బషీరాబాద్ జూన్ 11 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు జగన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బషీరాబాద్ మండలం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు జీవన్గి ఎస్ మల్లికార్జున్, కయ్యం వెంకటరెడ్డి, గిరిజపురం రాఘవేందర్ వారి స్నేహితులు బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా బషీరాబాద్ మండలం భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన అల్పాహారం వితరణ కార్యక్రమం తాండూరులో ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలు, నరేష్ కుమార్ వెంకటేష్, బిజెపి కార్యకర్తలు స్నేహితులు,తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండలంలో ఘనంగా ఏరువాక పండగ వేడుకలు

## తెలంగాణ సాంస్కృతి రాష్ట్ర ప్రజలందరి ఏరువాక పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు

## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్



**బషీరాబాద్ జూన్ 11 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం బుధవారం రోజు నవల్గ, జీవన్గి, ఎక్మాయి, మైల్వార్, పలు గ్రామాలలో ఏరువాక పౌర్ణమి పండుగ మూగజీవుల ఎడ్లను పొద్దున్నే శుభ్రం చేసి వాటికి అందంగా అలంకరించి వాడవాడాలో మెరిపించి ఘనంగా గ్రామ ప్రజలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విస్తరమైన వర్షాలతో నదులన్నీ నిండి పంట భూములు సిరులు పంటల పండాలని రైతన్నల ఇంట పండగ వాతావరణం వెల్లి విరవాలని ఆకాంక్షిస్తూ రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గద్వాల జిల్లా ప్రజల, వ్యవసాయ పండుగ, (ఏరువాక పున్నమి)

## గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకున్న పట్టణ, గ్రామల, ప్రజలు రైతులు

## వర్షాలు జోరుగా కురవాలి, పండిన ప్రతి పంటకు అధిక ధరలు ఉండాలి



**జూన్ 11 గద్వాల జిల్లా ( ప్రజా జ్యోతి)** సాధారణంగా మనం మత సంబంధమైన పండుగలు, జాతీయ పండుగలు, పూజలు, నోములు, వ్రతాలు వంటివి ఎన్నో చేసుకుంటూ ఉంటాము. కానీ రైతులకు మాత్రమే ప్రత్యేకమైన ఓ పండుగ ఉంది. 'ఏరువాక పున్నమి' పేరిట జరుపుకునే ఈ పండుగ విశేషాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

మన దేశం వ్యవసాయ ఆధారిత దేశం. దేశ ప్రగతి మొత్తం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటుంది. అందుకే మన దేశంలో ఎన్నటికీ రైతే రాజు. అలాంటి అన్నదాతలకు ప్రత్యేకమైన పండుగ ఒకటుంది. అదే ఏరువాక పౌర్ణమి.

### ఏరువాక పౌర్ణమి ఎప్పుడు వస్తుంది?

జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమి అని అంటారు. ప్రతి ఏటా జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి రోజును మనం ఏరువాక పౌర్ణమిగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోంది. ఈ ఏడాది జూన్ 11వ తేదీన జరుపుకోనున్న ఏరువాక పౌర్ణమి విశేషాలను తెలుసుకుందాం.

### ఏరువాక పౌర్ణమి అంటే?

రోళ్ళు పగిలే రోహిణి కార్తె వెళ్లి, తొలకరి చినుకులను తెచ్చే మృగశిర కార్తె రాకను స్వాగతిస్తూ జరుపుకునేదే ఏరువాక పౌర్ణమి. వర్ష ఋతువు ప్రారంభంలో వచ్చే ఏరువాక పౌర్ణమి రోజు రైతులు ఎద్దులను, నాగలిని పూజించి దుక్కి దున్నడం ప్రారంభించేవారని వివరించారు.

ఏరువాక పౌర్ణమి సహజంగా కర్షకుల పండుగ. భూదేవిని నమ్ముకొని పంటలు పండించే రైతులు వర్ష ఋతువు ఆరంభంలో తొలకరి చినుకు కోసం ప్రార్థిస్తూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండి దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఏరువాక పౌర్ణమి రోజును వేడుకగా జరుపుకుంటారు.



# విస్తరమైన వర్షాలతో పంట భూములలో సిరులు పండాలి



**పరిగి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణము లో బుధవారం ఏరువాక పౌర్ణమి పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్ హుస్సేన్ మాట్లాడుతూ రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. విస్తరమైన వర్షాలతో నదులన్నీ నిండి పంట భూములు సిరులు పంటల పండాలని రైతన్నల ఇంట పండగ వాతావరణం వెల్లి విరవాలని ఆకాంక్షిచారు.

## గో బ్యాక్ మార్వాడి అంటూ రోడ్డెక్కి నిరసన తెలిపిన స్థానిక వ్యాపారస్తులు

### స్థానిక కులాల వ్యాపారస్తులను దెబ్బతీస్తున్న మార్వాడీలు



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 11** వెల్దుర్తి పట్టణంలో కులవృత్తుపై ఆధారపడిన వైశ్యులు, స్వర్ణకారులు ఇతర వృత్తులపై దెబ్బకొడుతూ వారిని నట్టేట ముంచుతున్న మార్వాడి దుకాణాలన్ని నిషేదించాలని, కొత్తగా వ్యాపారం మొదలు పెట్టాలనుకున్న మార్వాడిలకు తమ పట్టణంలో చోటు లేదని, పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల యజమానులు తమ షాపులను స్వచ్చందంగా మూసివేసి మార్వాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇది ఇలాగే కొనసాగితే మన బహుజన కులాలకు వ్యాపారం చేసే స్తోమత కూలిపోయి మార్వాడీల దుకాణాల ముందు బిచ్చమడుకునే దుస్థితికి దిగజారుతారని ఈ సందర్భంగా వారు తెలిపారు. భవిష్యత్తులో బహుజన కులాల చిన్న చిన్న వ్యాపారులు ఉండరని అన్నారు. రోజురోజుకు చాప కింద నీరులో రాజస్థాన్ (మార్వాడిలు) తమ సొంత రాష్ట్రాలను వదిలి బ్రతుకుతెరువు కోసం వచ్చి అధిక ధరలు వెచ్చించి అన్ని రంగాల్లో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారు. ఏండ్ల తరబడి వ్యాపారాన్ని నమ్ముకొని వ్యాపారం చేస్తున్న స్థానిక వ్యాపారుల పొట్ట కొడుతున్న రాజస్థాన్ మార్వాడీలు వ్యాపారులను కట్టడి చేయాలని, పట్టణానికి వచ్చే రాజస్థాన్ వ్యాపారులకు వ్యాపార లైసెన్సులు జారీ చేయొద్దంటూ కోరుతూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల యజమానులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం వంట సహాయకులకు స్కావెంజర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం






**బషీరాబాద్ జూన్ 11 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు మండలంలో అని పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులకు ఎండిఎం ఏజెన్సీలకు, వంట సహాయకులకు, స్కావెంజర్ల కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఆర్పీలుగా నర్సింలు (ఎల్ ఎఫ్ ఎల్) లక్ష్మయ్య(సిహెచ్ఎం) మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వారం రోజులు ఒక్కొక్క వారం ఏ ఐటమ్స్ పెట్టాలని మెనూ ప్రకారంగా విద్యార్థులకు వండి పెట్టాలని ఏజెన్సులకు సూచించారు. వంట చేసేవారికి వంటసహాయకులు ఏ విధంగా తోడ్పడాలని అనేది సూచించారు, రేపటి నుంచి బడులు ప్రారంభమవుతాయి క్లాస్ రూమ్ లు వంటశాల గదిని శుభ్రపరచుకోవాలని వారికి కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిఎఫ్ సిబ్బంది, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వంట సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్యక్రమాల ఉద్దేశించి పలు అంశాల పై చర్చ

### ప్రధానోపాధ్యాయులు పాటించవలసిన విషయాలను సూచించిన మండల విద్యాధికారి యం. గోపాల్





**పరిగి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు, సిసిహెచ్ సమావేశంలో శానిటేషన్, మధ్యాహ్న భోజన కార్యక్రమాల ఉద్దేశించి పలు అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి యం. గోపాల్ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం మొదటి రోజే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులను పాఠశాలలకు ఇచ్చే ఏర్పాట్లు పూర్తి చేయబడిందని, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు పాటించవలసిన విషయాలను మండల రైజర్స్ పర్సన్స్ బుచిలింగం, వెంకట ప్రసాద్ చే ఈ క్రింది అంశాలను వివరించడం జరిగింది.

- ఆరోగ్యం బాగా లేనప్పుడు వంట చేయువారు వంట చేయకూడదు.
- మట్టి గాజులు చంకీలున్న దుస్తులతో వంట చేయకూడదు
- బియ్యం నిల్వ ఉంచిన గదిలో ఎలుకలపెంట, గాజు, ఇనుము సంబంధించిన చువ్వలు మరెవైనా లేకుండా ముందు రోజే శుభ్రం చేసుకోవాలి.
- పచ్చి పులుసును ఎట్టి పరిస్థితుల్లో చేయవద్దు బాగా మరిగించిన సాంబార్ మాత్రమే చేయాలి.
- ఏడాది పొడవునా పాఠశాలలో వంట ఒక గ్రూపు వండితే బిల్లుల సమస్యలు తలెత్తకుండా ఉంటాయి.
- వన్డేటప్పుడు తల వెంట్రుకలు వంటలో పడకుండా క్యాప్ మరియు యాప్రాన్ ధరించాలి.
- చిన్న చిన్న చెవి పోగులు, ముక్కుపుడకలను వంట వన్డేటప్పుడు ధరించరాదు.
- మే నెల నుండి మధ్యాహ్న భోజనం పెరిగిన బిల్లులు రానున్నాయి.
- మునగాకు, ఆకుకూరలు తాజావి ఐరన్ మరియు క్యాల్షియం కల ఆకుకూరలు వంటకు ఉపయోగించాలి.
- వారానికి రెండుసార్లు ఆకుకూరలతో పప్పు తప్పనిసరిగా వండాలి.
- బడి ప్రారంభానికి ముందు రోజే వంట పాత్రలన్నింటినీ వేడినీటితో బాగా కడిగి శుభ్రం చేసుకోవాలి.
- బియ్యం బాగా సుబ్రపరిచి, కడిగి కూడా శుభ్రపరచాలి.
- పాత చింతపండు అసలు వాడకూడదు.
- గుడ్లు పొట్టు డస్ట్ బిన్ లో వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో తరలించాలి.
- గుడ్లు, ఆలుగడ్డ ఉడికించిన నీటిని పాఠశాలకు దూరంగా పారబోయాలి
- మసాలాలు కారం తక్కువగా వాడాలి ఎక్కువ కాలం ఉండే తేజ రకం పచ్చిమిర్చి, ఎండుమిరపకాయలు వంటలో వాడకూడదు.
- పామాయిల్ వంటకు వాడకూడదు రెండు లేదా మూడు రకాల నూనెను కలిపి వాడకూడదు. లివర్ పాడవుతుంది అదేవిధంగా ఎర్ర పప్పును ఎట్టి పరిస్థితుల్లో వాడవద్దు.
- వర్షాకాలం పాలకూర బచ్చలి కూరలను బాగా కడిగి ఆకులన్నీ తీసి మరో గిన్నెలో వేసి కడిగిన తర్వాతే కోయాలి కోసిన తర్వాత కడగకూడదు అది చాలా ప్రమాదం.
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంత తక్కువ మంది విద్యార్థులు ఉన్న ఇంటి వద్ద నుండి తెచ్చేవంటను హెడ్మాస్టర్ అనుమతించరాదు.
- ఎండిఎం సక్రమ నిర్వహణలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాత్ర చురుకుగా ఉండాలి.
- వచ్చే బడ్జెట్,అయ్యే ఖర్చు, మిగిలేది వారికి స్పష్టంగా ఎండిఎం వారికి వివరించాలి.
- విద్యార్థులు ఎవరి ప్లేటు, గ్లాసు వారే తెచ్చుకుని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. లిక్విడ్, డిష్ వాష్ ప్రభుత్వం ద్వారా సరఫరా అయ్యే లా ప్రయత్నించాలి. లిక్విడ్ సోప్ హ్యాండ్ వాష్ తో బాగా చేతులు సిక్స్ స్టెప్స్ శుభ్రంగా కడుక్కునేలా శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలి.
- చెప్పులు వేసుకుని పరిశుభ్రంగా గోర్లు కత్తిరించుకొని వంట చేయడానికి రావాలి.
- డైలీ ఎం డి ఎం ఇన్చార్జి టీచర్ ప్రతిరోజు వంట పాత్రలు సామాగ్రి పరిశుభ్రత పరిమాణాన్ని పరిశీలించి సక్రమంగా ఉండేలా చూడాలి. ఇన్చార్జి టీచర్ హెడ్మాస్టర్ స్టూడెంట్కి వారధిలా ఎప్పుడు పని చేయాలి.
- సిసిఏ రూల్స్ ప్రకారం వైద్య ఆరోగ్య సిబ్బంది ఎంపీహెచ్ఏ వారు ఆర్డర్ లేకుండా రావడం టాబ్లెట్స్ ఇచ్చి వెళ్లిపోవడం జరగకుండా జాగ్రత్తలు వహించాలి
- స్టాఫ్ లో నమ్మకస్తులకే ఎండిఎం బాధ్యత ఇస్తూ మిగతా వారితో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రధానోపాధ్యాయులు జాగ్రత్త వహించాలి.
- ఎండిఎం నిర్వహణలో పేరెంట్స్ సమాజ%శీ%బాధ్యత వహించేలా చూడాలి
- పేరెంట్స్ తరచుగా మధ్యాహ్న భోజనం పర్యవేక్షిస్తూ వంటవారితో జవాబుదారుతనం పెరిగేటట్లు చూడాలి
- డ్యూటీస్ ఆఫ్ ఎండిఎం ఇంచార్జ్
- రైస్ హ్యాండింగ్ ఓవర్ మైంటైన్ అకౌంట్స్
- టేస్ట్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, అప్డేషన్ ఆఫ్ స్టాక్, ఎండిఎం బిల్ ప్రిపరేషన్.
- హెడ్మాస్టర్ అండ్ ఎం డి ఎం ఇంచార్జ్ డే ఇంచార్జ్.
- డే ఇన్చార్జెస్ హావ్ టు మైంటైన్ డిస్కో నెట్ లంచ్.
- వంట కోసం ఉపయోగించే నీరు, త్రాగునీటి శుభ్రత చూడాల్సిన బాధ్యత హెడ్మాస్టర్ దే..
- లిక్విడ్ షాప్ మరియు హ్యాండ్ వాష్ ఏర్పాటు చేయాలి. సక్రమంగా నిర్వహించాలి
- ఎగ్ తో పాటు కర్రీ, సాంబారు చేయాలి పచ్చిపులుసు ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు.
- స్టాక్ రిజిస్టర్ లో బ్యాలెన్స్ యాక్చువల్ రైస్ బ్యాలెన్స్ సరిపోవాలి యాక్చువల్ రైసు ఎక్కువ ఉండకూడదని సూచించారు.

ఈ కార్యక్రమములో మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్, కేజీబీవీ,ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరూ హాజరయ్యారు.

## మోత్కూర్ లో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుక





**దోమ జూన్ 11 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగ ను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు గ్రామ శివారులోని గుండ్లకుంట రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి తమ ఎద్దుల బండ్లను,ట్రాక్టర్ లను గుడి చుట్టూ తిప్పుతూ ప్రదక్షిణలు చేశారు.అదేవిధంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు,జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..ఇది చాలా పురాతన ఆలయం ప్రతి ఏటా ఏరువాక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని రైతులు గ్రామస్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు అయితే ఈ ఆలయానికి రావడానికి సరైన రోడ్డు లేక చాలా ఇబ్బంది కల్గుతుందని ఈ విషయం గురించి గ్రామ పెద్దలు,నాయకులు చొరవచూపి ఈ రోడ్డును వేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమం లో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఆనంద్,కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,రాఘవేందర్,సంపల్లి చెన్నయ్య,బోయిని కిరణ్,మొగులాలీ,పిఏసియస్ డైరెక్టర్స్ మేడిశెట్టి మల్లేశం,బ్యాగరీ శ్రీనివాస్,పూజారి విశ్వనాథం మరియు కె మహేందర్,వడ్డె సారంగి,వెంకట్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ది 420 ఫ్యామిలీ

**బిఆర్ఎస్ అంటేనే బంధిపోటు రాష్ట్ర సమితి**

**తెలంగాణ ను అప్పుల కుప్పగా మార్చిందే కేసీఆర్**

**తెలంగాణ లో దోచుకున్నదంతా కక్కిస్తాం**

**సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం**

**మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యం**

**పేదల నడ్డి విరుస్తున్న మోడీ సర్కార్**

**మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు**




మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 11 : కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ గ్యాస్, నిత్యావసర ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు విమర్శించారు.జై బీమ్ జై బాపు జై సంవిదాన్ కార్యక్రమం లో భాగంగా బుధవారం మెదక్ లోని గోల్కొండ వీధిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాల ముందు నిరసన తెలిపారు. సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ మోడీ సర్కార్ కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో ఎన్డీయే సర్కార్ ఘోరంగా విఫలం అయిందన్నారు.భారత రాజ్యాంగాన్నే మార్చే కుట్ర కేంద్రంలోని మోడీ సర్కార్ చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది కేసీఆర్ అని, దానిని సరిచేసుకుంటూ పేదలకు సంక్షేమ పథకాలు అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుంద న్నారు.కాంగ్రెస్ వి 420 హామీలని కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని,కెసిఆర్ ఫ్యామిలీయే 420ఫ్యామిలీ ని ఘాటుగా విమర్శించారు. లిక్కర్ కేసులో జైలుకెళ్ళింది ఎమ్మెల్సీ, కెసిఆర్ కూతురు కవిత కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అంటేనే బంది పోట్ల రాష్ట్ర సమితి అని సునీత రావు ఎద్దేవా చేశారు. పదేండ్ల లో బిఆర్ఎస్ పెద్దలు దోచుకున్నదంతా కక్కిస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని, ఇందుకు నిదర్శనం కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం, పిసిసి పదవులే నిదర్శన మన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలు వేస్తామన్నారు.



రేవంత్ సర్కార్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారులంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు.గడప గడప కు ప్రభుత్వ పథకాలు చేరేలా మహిళా కాంగ్రెస్ కార్యకర్త కృషిచేస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులను కలిసి సన్నబియ్యం అమలు తీరును తెలుసుకొని అక్కడే భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరికలఅనుసూర్య,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆవుసుల భవాని,జిల్లా నాయకులు ముక్తా బాయి, అరుణ, కమల, స్వరూప, స్వప్న, అయితార%శీ% మల్లేశ్వరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి

**మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజా సమస్యలపై నేతాజీ నగర్,లక్ష్మీ గూడ,బృందావన్ కాలనీలలో జిహెచ్ఎంసి అధికారులతో పర్యటించిన కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి**

రాజేంద్రనగర్, జూన్ 11 (ప్రజా జ్యోతి) మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా సమస్యలపై రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ లోని నేతాజీ నగర్,లక్ష్మీ గూడ,బృందావన్ కాలనీలలో జిహెచ్ఎంసి, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులతో పర్యటించి, ప్రజా సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి.

నేతాజీ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై రోడ్డుపై పారుతుంటే అధికారులకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య మొదట్లోనే పరిష్కరిస్తే ఇంత పెద్ద సమస్యగా మారదు అన్నారు ఇప్పటికైనా అధికారులు కాలనీలో పర్యటించి ప్రజలకు సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని కోల్పోతున్నారు అన్నారు ఇప్పటికైనా త్వరితగతిన సమస్యను పరిష్కరించాలన్నారు. కొన్ని కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నడుస్తున్నాయని పూర్తి కాగానే నూతన సిసి రోడ్ వేయడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలో త్వరితగతిన దశల వారీగా



పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డివిజన్లో ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు నరసింహా మూర్తి, రాహుల్, ప్రసాద్, బిజెపి నాయకులు హనుమంత్ రెడ్డి, జనార్ధన్, పాండు యాదవ్, శివ, రఘునాథ్, మన్మోహన్ రెడ్డి, సచిన్, చిన్న, రవీందర్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాపు వెంటే మేము..

**గులాబీ దళపతికి మద్దతుగా జహీరాబాద్ నియోజకవర్గం నుంచి తరలిన బిఆర్ఎస్ సైన్యం**




జహీరాబాద్, జూన్ 11( ప్రజా జ్యోతి న్యూస్ ) కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమీషన్ విచారణకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరైన నేపథ్యంలో గులాబీ దళపతి మద్దతుగా జహీరాబాద్ నియోజకవర్గం నుంచి శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు ఆధ్వర్యంలో మాజి మార్కెట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి,మాజి ఆత్మ చైర్మన్ పెంట రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ వివిధ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, సంజీవ్ రెడ్డి, నర్సింలు పాక్స్ చైర్మన్ మచ్చెందర్ మాజి న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, మాజి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్ మాజి సర్పంచ్ లు ఎంపిటీసీ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్కే భవన్ కు తరలివెళ్లడం జరిగింది.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం

**తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి**



తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 11 తూప్రాన్ మండలంలోని నాగులపల్లి, మాసాయిపేట,మండలంలో అచ్చంపేట గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను ఆర్డీవో జయచంద్రా రెడ్డి సందర్శించారు. భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన రైతులు, ప్రజలతో మాట్లాడుతూ వారు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అలాగే ఎవ్వరూ భూ సమస్యల పట్ల ఆందోళన చెందవద్దని ప్రతి రైతుకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. భూ సమస్యలు పరిష్కరించేలా తగిన సూచనలు, సలహాలను ఇచ్చారు. సదస్సులో వచ్చే రైతులు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనీస వసతులైన త్రాగు నీరు, కుర్చీలు ఉండేట్టు చూడాలని ఆదేశించారు. ఇప్పటివరకు తూప్రాన్ డివిజన్ లో 3441 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులలో సాదాబైనామా 487, పి ఓ టి. 985, పాస్ బుక్ డేటా సవరణలు 1500, ఇనాం 94, సర్వే సమస్యలు 120, ఫిజికల్ పోజిషన్ 65 ఇతర సమస్యలు 190, భూ సమస్యల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను తిప్పికోడతాం



**జులై 9 న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 11:** మెదక్ జిల్లా సీఐటీయూ ముఖ్య కార్యకర్తలు సమావేశం శివ్వంపేట మండలం దొంతి జీవన్ దివ్య ఫంక్షన్ హాల్ లో అసిఫ్ అధ్యక్షతన జరిగింద,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మర్చి 4 లేబర్ కొడ్స్ తీసుకువచ్చిందని,లేబర్ కొడ్స్ అమలు చేయడం అంటే కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేయడమేనని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేందుకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న దేశ వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధానాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.పని గంటలు పెంచి కార్మికుల శ్రమను పెట్టుబడి దారులకు దోచిపెట్టే హక్కు కేంద్ర ప్రభుత్వంకు ఎక్కడిదాని అన్నారు.లేబర్ కొడ్స్ అమలు కావడం వలన మహిళా కార్మికులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు.కార్మికులు యాజమాన్యలతో చేసే సమిష్టి బేరసరాల హక్కు లేకుండా పోతుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి లేబర్ కొడ్స్ అమలు చేయించడానికి ప్రయత్నం చేస్తుందని,ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పనిని 12 గంటలకు పెంచిందని, అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేసే ఒత్తిడికి తలోగ్గకుండా ఉండాలని అన్నారు.జూలై 9 న జరిగే దేశవ్యప్త సమ్మె కేంద్ర ప్రభుత్వం కండ్లు తెరిపించాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేష్,విద్యుత్ రంగం జిల్లా కార్యదర్శి గుడల రవీంద్ర ప్రసాద్ శంకర్,ప్రభాకర్ ,లక్మన్,వసంత,శ్రీకాంత్,నరేష్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పట్టణ ఎస్ఐ ను కలిసిన నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు



**జహీరాబాద్, జూన్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ ఐ) గా కె వినయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి మర్యాదపూర్వకంగా నవనిర్మాణ ప్రజా సమితి రాష్ట్ర నాయకులు శాలువా మరి పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా నవనిర్మాణ ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ గతంలో కూడా జహీరాబాద్ రూలర్ ఎస్సై మరియు హదునూరులో కూడా విధులు నిర్వహించిన అనుభవం వినయ్ కుమార్ కి ఉంది అని అదేవిధంగా జహీరాబాద్ లో శాఖ పరంగా ఎన్నో అనుభవాలు వినయ్ కుమార్ కి ఉంది మరియు పట్టణ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించడం సంతోష కరమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ప్రజా సమితి, అడ్వైజర్ న్యాయవాది టి అనూష, నవ నిర్మాణ ప్రజా సమితి అధ్యక్షులు మహమ్మద్ అల్లావుద్దీన్, ఉపాధ్యక్షులు, మహమ్మద్ అహ్మద్, హెూతీ, బీ గ్రామ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ వాజిద్ పటేల్ , న్యాయవాది ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ కులాన్ని బీసీల జాబితాలో చేర్చుకోవాలి

**పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** పది సంవత్సరాలుగా రిజర్వేషన్లు, ప్రభుత్వ ఉద్యోగాలలో రాయితీ లు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శెట్టిబలిజ కులస్తులకు మద్దతు ఇస్తున్నామని శేరిలింగంపల్లి శాసనసభ్యుడు ఆరేకపూడి గాంధీ అన్నారు. శెట్టిబలిజ కులాన్ని బీసీల్లో చేర్చాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ తులసి వనం దగ్గర నుంచి బీసీ కమిషన్ కు విన్నవించుకోవడానికి ర్యాలీగా వెళుతున్న శెట్టి బలిజ కులస్తులకు ఆయన, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రావుల శేషగిరిరావు తో కలిసి ర్యాలీలో పాల్గొని మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 27 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించిన సమయం నుంచి అప్పటి ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చినప్పటికీ బీసీ జాబితాలో చేర్చలేదని ఇప్పుటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బీసీ కమిషన్ వినతిపత్రం తీసుకొని బీసీ జాబితాలో చేర్చుకునే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజల తరఫున మేము వారికి అండగా ఉండి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసియు సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పెచ్చెట్టి మురళీ, రామకృష్ణారెడ్డి, వై ఎఫ్ సి ఏ రక్షణ సమితి అధ్యక్షులు చెల్లుబోయిన ఏసుబాబు, గాజులరామారం శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు రాయుడు, గణపతి, కొండాపూర్ శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు చెల్లుబోయిన హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



**నారాయణఖేడ్: జూన్ 11** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని రైతులు సాంప్రదాయ పద్ధతుల్లో ఏరువాక పౌర్ణమిని ఉత్సాహంగా నిర్వహించారు. మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో మంగళవారం ఉదయం నుంచే పండుగ వేడుకలు ప్రారంభమయ్యాయి.రైతులు ముందుగా ఎడ్లకు స్నానం చేయించి, రంగురంగుల పూలతో అలంకరించి పొలాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని ఆశిస్తూ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళ డప్పు వాయిద్యాలతో ఎడ్లబండ్లతో ఊరేగింపులు నిర్వహించడంతో గ్రామం ఆనందోత్సాహాలతో మార్మోగింది.పట్టభద్రుల నడకలు, చిన్నపిల్లల సందడి, పెద్దల ప్రార్థనలుఅన్నీ కలసి పండుగకు ప్రత్యేక శోభ కలిగించాయి. ఈ సంప్రదాయోత్సవం స్థానిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జగన్, మోహన్, ధనరాజ్, సురేష్, జగనత్పూర్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు

**ఎస్సై విద్య చరణ్ రెడ్డి**



**నారాయణఖేడ్: జూన్ 12** దీన జాతీయ లోక్ అదాలత్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు నారాయణఖేడ్ ఎస్ఐ విద్య చరణ్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో ఈ లోక్ అదాలత్ నిర్వహణ జరుగుతుందని పేర్కొన్నారు.బుధవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన, చిన్నపాటి ఘర్షణలు, వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో నమోదైన కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, అటువంటి వారందరికీ ఈ లోక్ అదాలత్ ఒక చక్కటి అవకాశమని తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ చలాన్లు, చిన్నపాటి పౌర వివాదాలు, పరస్పర ఒప్పందాలపై ఆధారపడిన కేసులు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు."క్షణికావేశంలో కొట్టుకున్నా, గొడవలు చేసుకున్నా వెంటనే కేసులు నమోదు అవుతుంటాయి. ఇవి నెలల తరబడి న్యాయస్థానాల్లో ఉండిపోతాయి. అలాంటి కేసుల్ని సమజాయిషీ ద్వారా రాజీ చేసుకొని సమస్య నుంచి బయటపడవచ్చు," అని ఎస్సై సూచించారు.ఈ సందర్భంగా తమ పేరుపై పెండింగ్‌లో ఉన్న కేసులు, చలాన్ల వివరాలు తెలుసుకోవాలంటే నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం

**అగ్ని ప్రమాదం లో కాలి బూడిదైన ఆసుపత్రి సామగ్రి, మందులు ..**

**అగ్ని ప్రమాదం సంభవించిన బోయినపల్లి లోని ఎస్ ఎస్ బి ఆసుపత్రి ..**



సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జూన్.11 ( ప్రజా జ్యోతి ) ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం సంభవించిన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నూతన్ కాలనీ లోని ఎస్ ఎస్ బి భాస్కర్ బాబా ఆస్పత్రిలో మంగళవారం అర్ధరాత్రి చోటి చేసుకున్నది

ఈ ఘటన కు సంబంధించి బోయినపల్లి %ంఆ% నాగేంద్రబాబు, తెలిపిన వివరాల ప్రకారం . ఎస్ ఎస్ బి భాస్కర్ బాబా ఆస్పత్రిలో నుండి పొగ వాస్తు కాలిన వాసనా వస్తున్నది అని మంగళవారం రాత్రి పోలీసులకు సమాచారం అందింది దీంతో హుటాహుటిన అక్కడకు చేరుకున్న పోలీసులు ఆసుపత్రి ప్రక్కనుండి వున్నా అత్యవసర ద్వారాన్ని తెరి చూసేసరికి ఆసుపత్రిలో ని మందుల దుకాణం లో మంటలు చెలరేగుతూ కనిపించాయి , స్థానికుల సమాచారం మేరకు ఇంతలో ఘటన స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబంది మంటలు చెలరేగుతున్న మందుల దుకాణం తోపాటు ఆసుపత్రి ప్రధాన ద్వారాలను పగలకొట్టి ప్యారడైజ్ , కంటోన్మెంట్ తిరుమలగిరి ప్రాంతాలకు చెందిన రెండు ఫైర్ ఇంజన్ ల సహాయం తో మంటలను అదుపు చేసారు, అయితే అప్పటికే మందుల దుకాణం లోని మందులు పరికరాలు ఫ్రిజ్ , ఏసీ , ఫ్యాన్ , ఫర్నిచర్ , కుర్చీలు , పూర్తి కాలి భూడిద అయినట్లు తెలిపారు కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తునారు అయితే ఆసుపత్రి మందుల దుకాణం లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో సిబ్బంది,స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వేగంగా మంటలు వ్యాపించడంతో ఎమర్జెన్సీ , రిసెప్షన్ కౌంటర్ కు మంటలు వ్యాపించాయి సమాచారం అందుకున్న పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది మంటలు అదుపుచేసారు. ఈ ఘటన పైన అగ్నిమాపక అధికారి శంకర్ బుధవారం ఉదయం దర్యాప్తు మొదలు పెట్టారు, ఈ క్రమం లో మందుల దుకాణం లో వున్నా విద్యుత్ పరికరాల కు సంబంధించిన స్విచ్ బోర్డు లో చెలరిగిన షాట్ సర్క్యూట్ ద్వారా మంటలు చెలరేగి నట్లు అవి ఒక్కసారిగా వ్యాప్తి చెంది ఉండవచ్చునని దీంతో ప్రమాదం సంభవించి ఉంటుందని ఆయన వెల్లడించారు. కాగా ఈ అగ్ని ప్రమాదం లో సుమారు ఐదు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు అయన తెలిపారు

# ప్రైవేట్ కు వద్దు అంగన్వాడీ ముద్దు

**అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ**

**సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ**



కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 11 : తొలి బడి అమ్మ ఒడి... మలి బడి అంగన్వాడి బడి అని కొల్చారం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ అన్నారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో 4 అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో సూపర్వైజర్ శశికళ మాట్లాడుతూ పిల్లలను ప్రైవేటు స్కూలుకు పంపించకుండా అంగన్వాడి కేంద్రంకి పంపించాలని తల్లులతో చెప్పారు. బడిబాట భాగంలో ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ చేసి తల్లులకి, పిల్లలకి భోజనం పెట్టారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్మెంట్, ఐసిడిఎస్, అంగన్వాడి టీచర్లు శివమ్మ, నీరజ, మేఘమాల, స్వరూప లతో పాటు ఆయమ్మలు పాల్గొన్నారు. గ్రామ సభ్యులు, యూత్ మెంబర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మద్దతుగా భవన్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు హాజరు

**నారాయణఖేడ్ నుంచి పెద్ద ఎత్తున తరలిన కార్యకర్తలు**



నారాయణఖేడ్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న విచారణలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి మద్దతుగా నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి భారీగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లోని భవన్ వద్దకు చేరుకున్నారు. ఈ కార్యాచరణను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, "తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి తగదు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంది" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కుమ్మరి పరమేశ్వర్, పట్టణ అధ్యక్షులు నగేష్, సర్పంచులు రవీందర్, రాజు, ప్రసాద్, రాజు నాయక్, రవీందర్ మాల్గొండ, చింటూ, నరేష్, మచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేటలో అమ్మ మాట.. అంగన్వాడి బాట.



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని ఒకటి రెండు ఎనిమిది వ అంగన్వాడి కేంద్రాలలో బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.. అంగన్వాడీ టీచర్ సుక్కమ్మ మాట్లాడుతూ అల్లాదుర్గ్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మలత, సూపర్వైజర్ పుష్పలత ఆదేశాల మేరకు రెండున్నర సంవత్సరాల నుండి 5 ఏండ్ల చిన్నారులను అంగన్వాడి బడిలో చేరాలని వారికి స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు.. అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో రెండున్నర ఏండ్ల పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పిస్తే వారికి ఏ విధమైన పోషకాహారాలు అందించబడతాయో వివరించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనురాధ.. స్వాతి.. ఆయా అనిత పిల్లల తల్లులు పాల్గొన్నారు..

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు..



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి ఏరువాక పౌర్ణమి వేడుకలను పెద్ద శంకరంపేట మండల ప్రజలు ఆయా గ్రామాల్లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు.. రైతుల పంటలు ప్రారంభించే ముందు వచ్చే తొలి పండుగ కావడంతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.. పెద్ద శంకరంపేట్, చిలాపల్లి, కమలాపూర్, గొట్టిముక్కుల, మల్కాపూర్, కొత్తపేట తదితర గ్రామాల లో రైతులు కాడెద్దులతో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.. కాడెద్దుల ఊరేగింపు ఆయా గ్రామాలలో ఉత్సాహంగా సాగింది.. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నీ రైతు కుటుంబాలు ఉదయాన్నే లేచి స్నానాలు ఆచరించి పిండి వంటలు చేసి ఆయా గ్రామాలలో ఉన్న గ్రామ దేవతలకు నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు...

## పెద్ద శంకరంపేట నుంచి హైదరాబాద్ కు తరలి వెళ్లిన బి.ఆర్.ఎస్ నాయకులు....



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి హైదరాబాదులో నీ బి ఆర్ కే భవన్ లో బి ఆర్ ఎస్ అధినేత, తెలంగాణ మాజీ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కావడంతో కెసిఆర్ కు మద్దతుగా బుధవారం నాడు పెద్ద శంకరంపేట మండలం నుండి హైదరాబాద్ లోని బి ఆర్ కే భవన్ కు బి ఆర్ ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి దత్తు, మాజీ సర్పంచ్ లు శంకర్ గౌడ్ నర్సింలు సెట్ అశోక్ విట్టల్ గౌడ్ శంకరయ్య సుభాష్ నాయక్ సొసైటీ వైస్ చైర్మన్ అంజయ్య, నాయకులు వెంకట్ రెడ్డి, భూమిరెడ్డి, ఉప్పరి సాయిలు, మధు లోక కిషన్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. నారాయణ**



**నారాయణఖేడ్:** విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా జాగ్రత్త వహించాలని నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ సూచించారు. మంగళవారం జుకల్ శివారులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'డ్రగ్స్ నిరోధక అవగాహన సదస్సు' నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "చిన్న వయస్సులోనే మత్తు పదార్థాలకు అలవాటు పడితే వారి జీవితాలు అంధకారంలోకి వెళ్లిపోతాయి. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా, మంచి చదువుల ద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, స్వగ్రామానికి గర్వకారణంగా నిలవాలి" అని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ కన్వీనర్లు పోశెట్టి, రాములు, హరి, హవప్ప తదితరులు, కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలకు పోషకాహారం అందించేందుకే ఎగ్ బిర్యాని

**శివ్వంపేట అంగన్వాడి కేంద్రంలలో ప్రారంభం**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 11:** అంగన్వాడి పిల్లలకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంలో భాగంగా ప్రతి బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ వండి పెట్టే పథకం ప్రభుత్వం ప్రారంభించిందని మండల స్థానిక సూపర్వైజర్ సంతోష తెలిపారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో నూతనంగా వచ్చే అంగన్వాడి పిల్లల కోసం ర్యాలీ నిర్వహించి అనంతరం గృహ సందర్శన చేసి ప్రతి పిల్లవాని అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తెలిపారు, ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్స్, పుస్తకాలు, ఆట వస్తువులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. దీంతోపాటు పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు ఎగ్ బిర్యానీ ప్రారంభించిందిన, ప్రతి బుధవారం పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో వండి పెట్టనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు పిల్లలకు పోషకాహారంతో పాటు సృజనాత్మకతను వెలికి తీస్తూ ఆటపాటలతో విద్య నేర్పిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట అంగన్వాడీ టీచర్.. పిల్లలు, తల్లులు, పాల్గొన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవాన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా జరపాల్సిన రోజుగా గుర్తించాలి

**అకడమిక్ క్యాలెండర్‌లో వెంటనే చర్చించాలి**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలి**

**ఏఐఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు షైక్ రబ్బానీ డిమాండ్.**

**8. SCHOOL COMPLEX MEETINGS**

| Primary and Upper Primary/ High Schools | No. of School Complex Meetings | Schedule |
|---|---|---|
| Primary Schools/ Upper Primary/ High Schools | 7 | 1. July, 2. August, 3. September 4. November, 5.December, 6. January, 7. February |

**9. OTHER PROGRAMMES**

| Programme | Schedule |
|---|---|
| Parent Teachers Meeting (PTM), Green Hour, Bala Sabha- chairperson AAPC should be invited to all PTMs. **No Bag Day (10 Bagless Days)** (Activities shall be conducted as per the Handouts communicated and also available in SCERT website) | 3rd Saturday in the month |
| Telangana Formation Day | 2nd June |
| Sports Day | 29th August |
| Teacher's Day | 5th September |
| Telangana BhashaDinotsavam | 9th September |
| Hindi Divas | 14th September |
| Children's Day | 14th November |
| National Mathematics Day | 22nd December |
| School Annual Day | December/ January |
| National Girl Child Day | 24th January |
| International Mother Language Day ('MathruBasha' Dinotsavam) | 21st February |
| National Science Day | 28th February |

**జహీరాబాద్, జూన్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంగం మండల ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు షైక్ రబ్బానీ మాట్లాడుతు నవంబర్ 11న మన దేశ తొలి కేంద్ర విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని, భారత ప్రభుత్వం 2008 నుండే జాతీయ విద్యా దినోత్సవంగా అధికారి కంగా ప్రకటించింది. విద్యా రంగాన్ని ఆధునికీ కరించడంలో, ఐఐటీల స్థాపనలో, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వంటి ప్రముఖ సంస్థల ఏర్పాటులో ఆయన అపారమైన కృషి చేశారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటూ వస్తున్నాం. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశాలు:విద్య ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడంసమాన విద్యావకాశాలపై చర్చ జరగడం విద్యా రంగ పురోగతిపై చైతన్యం కలిగించడం ప్రతి సంవత్సరం ఈ రోజున పాఠశాలలు, కళాశాలలల్లో వ్యాసరచన పోటీలు లి చర్చా వేదికలు, సదస్సులు లి విద్య ప్రదర్శనలు లి విద్యా అభివృద్ధిపై చర్చలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటాయి. అలాంటి ముఖ్యమైన, విద్యావ్యవస్థకు మూలస్తంభంగా నిలిచే రోజు 2025%-%26 విద్యాసంవత్సరానికి సంబంధించి తెలంగాణ విద్యాశాఖ జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్‌లో ప్రస్తావించకపోవడం ఆశ్చర్య కరం, బాధాకరం కూడా. విద్యార్థుల ఎదుగు దలలో అలాంటి స్ఫూర్తిదాయకమైన దినోత్సవాలను ప్రోత్సహించాలి గానీ విస్మరించకూడదు. అందుకే, జాతీయ విద్యా దినోత్సవాన్ని నవంబర్ 11 తేదీకి తగిన ప్రాధాన్యంతో తిరిగి అకడమిక్ క్యాలెండర్‌లో చేర్చాలి అనే డిమాండ్‌ను విద్యాభి మాను లందరం గళమెత్తి కోరుతున్నా మన్నారు. 75 ఏళ్లుగా దేశాన్ని తప్పుదోవ పట్టించడంతో



తృప్తి చెందనట్లుగా, జాతీయ వాద పార్టీలు అని పిలవబడే పార్టీలు మరియు వారి అనుయా యులు స్వతంత్ర భారతదేశపు మొదటి విద్యా మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ వంటి వారికి ఈ రోజు కూడ జేజేలు పలుకు తున్నారు. నిస్సందే హంగా "అతను జన్మతః భారతీయుడు కాదు. అతను ఏ పాఠశాలకు వెళ్లలేదు! 'హిందూ ముస్లిం ఐక్యత' యొక్క చిహ్నాలలో ఒకరైన, గాంధీతో సమానంగా కీర్తించబడిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్యం తర్వాత దేశానికి మొదటి విద్యా మంత్రి అయ్యాడు. భారతదేశంలో విద్యకు పునాదులు వేసిన మహనీయుడు, దృఢమైన జాతీయవాది, గంగా జమునీ తహజీబ్ యొక్క ప్రతీకగా నివాళులర్పించుకున్నాడు. ఇది ఎంతవరకు సమర్థనీయం?...అందు గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అకడమిక్ క్యాలెండర్‌లో వెంటనే చేర్చాలని ఏఐఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు షైక్ రబ్బానీ డిమాండ్ చేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం

**ఎంపీ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్:** ప్రతి అర్హుడు ఇల్లు కలగాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం చాంద్ ఖాన్ పల్లి, వెంకటాపూర్, నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ కింద మంజూరైన ఇండ్ల నిర్మాణానికి వారు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులను ఇప్పటికే ఎంపిక చేసి, త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒకే ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. "కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గతంలోనూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాం. ఇప్పుడు మళ్లీ అదే సంకల్పంతో ముందుకెళ్తున్నాం," అని ఎంపీ షెట్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్ అలీ, మాజీ ఎంపీటీసీ ముంతాజ్, నాయకులు పండరి



రెడ్డి, రమేష్ చౌహాన్, మూడ రామకృష్ణ, ముదిరాజ్ శంకర్, పార్టీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- పిసిసి ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్**

**పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సానెం శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్**





**రాజేంద్రనగర్, జూన్ 11 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిసిసి ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల కాంగ్రెస్ అధిష్టానం పిసిసి కార్యవర్గాన్ని ప్రకటించడంతో పిసిసి ప్రధాన కార్యదర్శిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన సానెం శ్రీనివాస్ గౌడ్ కు కల్పించింది దీంతో బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి లోని ఆయన నివాసంలో పిసిసి ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్, పిసిసి ఉపాధ్యక్షులు వేణు గౌడ్ లను రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎంతో కాలం నుండి కష్టపడి నిబద్ధతగా పని చేసిన ప్రతి కార్యకర్తకు సరైన సముచిత స్థానం కల్పించడంలో కాంగ్రెస్ అధిష్టానం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కూడా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధ్యక్షులు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి గ్రామ గ్రామానికి వెళ్లి ప్రతి ఒక్కరికి వివరించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్ సౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ప్రతి రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ, రెండు లక్షల రైతు రుణమాఫీలను ప్రజలకు వివరించడంతోపాటు ప్రజలకు చేరువ కావాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేసి అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిచే విధంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఐగా ప్రమోషన్ పొందిన వెంకటరెడ్డికి సన్మానం

**అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం**



**సిర్గాపూర్ జూన్ 11(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటరెడ్డికి సీఐగా పదోన్నతి రావడంతో సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో బుధవారం నాడు అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం, రాష్ట్ర కార్యదర్శి గౌస్ చిస్థి డివిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింలు,జిల్లా ఇన్చార్జి అఖిల్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, పలువురు కలిసి శాలువ పూనమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో సక్రమంగా నీతి నిజాయితీగా శాంతి భద్రత విషయంలో పోలీస్ స్టేషన్ కు వివిధ కేసుల్లో వచ్చిన బాధితులకు న్యాయం చేయడంలో తన నిజాయితీని చాటుకున్న వెంకట్ రెడ్డి ఎస్సై నుండి సీఐగా పదోన్నతి పొందడం పట్ల అనేకమంది అభిమానులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం కొనియాడారు.

# గణేష్ నగర్‌లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

**అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో మంజీర వాటర్ ప్రెజర్ తక్కువరావడంతో త్రాగు నీటి సమస్యతో ఇబ్బందిపడుతున్నామని కాలనీ లోని మహిళలు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి గణేష్ నగర్ లో త్రాగు నీటి సమస్యను వెంటనే

పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల మండలి వారు కాలనీకి వచ్చి సమస్యను పరిశీలించి ప్రెజర్ ఎక్కువ వచ్చేలా చేస్తారని కాలనీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గణేష్ నగర్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులుగా కటకం నర్సింగరావు

**బీసీ లంతా చైతన్యమైతే రాజ్యాధికారం మనదే**

**రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాగోల్ లో జరిగినటువంటి నూతన కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో నూతన రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి గత సంవత్సరం నుండి బీసీ కులాలలో చైతన్యం తీసుకురావడానికి తెలంగాణలోని ఉన్న మేధావులు విద్యావేత్తలు ఉద్యోగస్తులతో బీసీ ఉద్యమకారులతో వివిధ కుల సంఘాల నాయకులతో అనేక చర్చలు సమావేశాలు నిర్వహించినారు అనంతరం అందరి సూచనల మేరకు మన ఆలోచన సమితి అనే సంస్థ ఏప్రిల్ 15 నాడు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఘనంగా ఆవిర్భావం చేసుకోవడం జరిగింది గ్రామాలలో ఉన్న బీసీ కులవృత్తులు చేసుకునే వారికి రాజకీయంగా ఆర్థికంగా సామాజికపరంగా చైతన్య పరచటానికి గ్రామ బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గ్రామ గ్రామాన మన ఆలోచన సాధన సమితి విస్తరించాలని ఉద్దేశంతో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారురాష్ట్ర అధ్యక్షులుగా కటకం నర్సింగ్ రావు ఉపాధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ ప్రధాన కార్యదర్శి బచ్చన్నబోయిన శ్రీనివాసులు యాదవ్ గోదా మల్లికార్జున్ గౌడ్ గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింగ్ గౌడ్ దొంత ఆనందం పూస నరసింహ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూముల వేలం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయం

**మాధవరం కాంతారావు**

**కూకట్పల్లి బిజెపి నేతల అరెస్ట్.. హైటెన్షన్ వాతావరణం**

**కూకట్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** పేదలకు చెందాల్సిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు భూములను వేలం పాట పేరుతో అన్యాక్రాంతం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న కూకట్ పల్లి బిజెపి నాయకులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి కేపిహెచ్బి స్టేషన్ కు తరలించారు. కాగా విషయం తెలుసుకున్న కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు అరెస్టైన పార్టీ శ్రేణులకు కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదలకు చెందాల్సిన ప్రభుత్వ స్థలాలను వేలం పేరుతో కాంగ్రెస్ పార్టీ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల్లో 420 హామీలను అమలు చేసేందుకు ఇలాంటి నీచ స్థితికి దిగిజారర్థ రేవంత్ సర్కార్ ను ప్రశ్నించేందుకు శాంతియుత నిరసన తెలుపుతున్న బిజెపి శ్రేణులను దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ.. ప్రభుత్వ భూములను ఇందిరమ్మ ఇండ్లకు గానీ, కాలనీ ప్రజల సౌకర్యార్థం పార్క్ గా తీర్చిదిద్దాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మధు గౌడ్, బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్, నాయకులు గోపి, గురుప్రసాద్, తోట రమేష్, వెంకటరమణ, సత్యనారాయణ, రాములు, అనీల్, అనూష్, రేవతి, రేణుక, కార్యకర్తలు ఉన్నారు.

## పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన సూపర్వైజర్ ఎల్ మాధవి



**కూకట్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోగల పాపిరెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగా మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల అడ్మిషన్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అంగన్వాడీ ప్రాముఖ్యత కేంద్రంలో జరిగే ఆక్టివిటీస్, అంగన్వాడీలో లభించే పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడీ పిల్లల తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ ఎల్ మాధవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శకుంతల, రజిని, విద్యారాణి, దస్తగిరమ్మ, హెల్పర్ సునీత, తల్లులు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వార్డులలో ఓట్ల విభజన సరి చేయండి..



**దేవరకద్ర జూన్ 11 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీలో వార్డులలో ఓట్ల విభజన సరిచేయాలని మండల బిజెపి అధ్యక్షుడు కృష్ణంరాజు ఆధ్వర్యంలో బుధవారము మున్సిపల్ కార్యాలయంలో అధికారి సీత నాయక్ కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. వార్డు విభజన ప్రజలకు ఓటు వేయుటకు మరియు వారి పరిధికి అనుగుణంగా చెయలనీ ఈ విధంగా వార్డు విభజన చేస్తే గ్రామానికి మీరు కలుపుతున్న మిగతా గ్రామాలకు సమస్య తగ్గే విధంగా ప్రజలకు మున్సిపాలిటీ ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలిపినాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి దేవన్న, రాచాల రాజు, సత్య నారాయణ, నాగిరెడ్డి, తిమ్మన్న, నాట్టలి కృష్ణయ్య, అరవింద్, ఆంజనేయులు, రవి గణేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

### మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి



**తూప్రాన్, ప్రజా జ్యోతి జూన్ 11** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మంజూరైన నిరుపేదలకు పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారికంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ పట్టణ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి కృషి

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 07 వార్డులలో 7 కోట్ల 30 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జూన్ 11 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7 కోట్ల 30 లక్షల తో కార్పోరేషన్ పరిధిలోని 2,3,5,6,7,13, 14 వార్డులలోని హిమగిరి నగర్, పెద్దమ్మ టెంపుల్, కపిల్ నగర్, ఎల్ఎన్ఎస్ కాలనీ, పిఎన్టి కాలనీ నర్సారెడ్డి కాలనీ పద్మశ్రీ హిల్స్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు వైడనింగ్, వివిధ అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి



ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఇంక నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అన్నింటిని అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్రెడ్డి, కార్పొరేటర్లు పద్మావతి పాప యాదవ్, సాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకమే మా బలం, అభివృద్ధే మా ధ్యేయం

### ప్రతినిత్యం అభివృద్ధి దిశగా కొనసాగుతాం

### కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లోని పవనగిరి కాలనీ లో సి ఎస్ ఆర్ కాలనీ నుండి బి ఎం ఎస్ యాదవ్ కాలనీ వరకు సుమారు రూ:- 26. లక్షల వ్యయంతో నూతన సీ.సీ రోడ్డు పనులను వివిధ కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు సంవత్సర కాలం నుండి టెండర్ అయ్యాక పెండింగ్ లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా ప్రారంభించుకుంటున్నామని అదేవిధంగా సి ఎస్ ఆర్ కాలనీ నుండి బి ఎం ఎస్ యాదవ్ కాలనీ,లక్ష్మీ నగర్ కాలనీ,గాయత్రి నగర్ కాలనీ మరియు వీరన్న గుట్టకు కాలనీకి సులభంగా వెళ్లే మార్గంగా ఉండే సి.సి రోడ్డును అతి తొందరలోనే ప్రజలకు అందుబాటులోకితీసుకొస్తున్నామని తెలియజేసుకుంటూ అధికారులకు సరైన లెవెల్స్ పాటించి రోడ్డు నిర్మించాలని మరియు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును నిర్మించాలని గుత్తేందారులుకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాయిల్ గౌడ్, హరినాథ్, హరిప్రసాద్,కృష్ణ గౌడ్,గుట్ట రాజేందర్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, సంజీవరెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహుడు, నరేష్,భాస్కర్ యాదవ్,ఎర్ర శ్రీను,నాయక్,యాదగిరి, శ్రీనివాసరెడ్డి,శ్రీకాంత్ యాదవ్, శేఖర్ యాదవ్ కాలనీ వాసులు మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కష్టపడి పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

### ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారిని అధిష్టానం గుర్తించి వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా నియమితులైన పేద మధ్యతరగతి, బడుగు, బలహీన శ్రామిక వర్గాల ఆశాజ్యోతి బండి రమేష్ ను వారి నివాసంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న బండి రమేష్ కు ఉపాధ్యక్షుడుగా నియమించడం హర్షణీయం అన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేవిధంగా ఆయన కృషి చేస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి బలం, బలగం బండి రమేష్ అని, ఈ పదవి రావడం ద్వారా కార్యకర్తలలో, నాయకులలో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అద్యక్షుడు బందీగా బాలనర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, ఎస్కే వాహజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ లో సంయుక్తంగా పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**కల్హేర్. 11.జూన్.ప్రజాజ్యోతి** నారాయణఖేడ్ నియోజకవర్గం లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రత్యేక ఇంద్రమ్మ ఇండ్ల పథకాన్ని. పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న లిగౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్,గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూలి రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదవాడి కోసం ఆలోచించే పార్టీ అని పేదవాడి కడుపు నింపాలని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అలాగే ప్రతి మహిళలకు %=జ% బస్సు లో ఉచిత ప్రయాణం మరియు ప్రతి పేదవాడి ఇండ్లల్లో వెలుగులు నింపాలని గ్రామలలో మరియు పట్టణలలో ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఎప్పుడూ ఉన్న పేద ప్రజల అభ్యున్నతి కోసమే పని చేస్తుందని పేద ప్రజలకు ముఖ్యంగా అవసరమైన కుడు మరియు గూడు ఇవి రెండూ ఉంటే వారికి జీవితంలో ఏలాంటి ఇబ్బందులు ఉండవని తెలుసుకునే మా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు సన్న బియ్యం రూపంలో పేద ప్రజలకు అందిస్తున్నామని అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు గూడును ఏర్పాటు చేసి ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎమ్మెల్యే గారితో మాట్లాడుతూ పేద ప్రజలకు గతంలో కూడా కాంగ్రెస్ ఆదుకుంది ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నయాని ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే తో తమ సంతోషాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్,హౌసింగ్ డి. ఈ. సతీష్ తివారి,హౌసింగ్ ఏ.ఈ., దారం శంకర్ సెట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, వివేకానంద,హనుమా%శీ%న్లు,సద్దాం, మజీద్, మున్సిపల్ కౌన్సిలర్లు, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి, ముంతాజ్ సెట్,రామకృష్ మాజీ ఎంపీటీసీ,మోహినిద్దిన్, షారుఖాన్ యూత్ కాంగ్రెస్ నాయకులు,శ్రీకాంత్ రెడ్డి,శాతం దత్తు, జ్ఞానేశ్వర్,దత్తు గౌడ్ మాజీ ఎంపీటీసీ,మరియు పట్టణ మైనారిటీ నాయకులు,పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో చెరువు కట్ట ధ్వంసం

### పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

### చెరువు కట్ట ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి- స్థానికులు





**రాజేంద్రనగర్, జూన్ 11 (ప్రజా జ్యోతి)** చెరువు కట్ట ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ రెవెన్యూ పరిధిలోని బుర్కుంట తండా చెరువు కట్టను ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి జెసిబి స్వయంతో ధ్వంసం చేసి పక్కనే ఉన్న ప్లాట్ లోకి కలుపుకోవాలని కబ్జాకు ప్రయత్నించాడు. చెరువు కట్ట ధ్వంసంపై స్థానికులు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. కబ్జారాయుళ్ళపై చర్యలు తీసుకోవలసిన ఇరిగేషన్ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించి చెరువు కట్ట ధ్వంశాన్ని గుట్టు చప్పుడు కాకుండా పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువులో కుంటలు కాపాడాలని హైడ్రా కమిటీని తీసుకువచ్చి కసరత్తు చేస్తుంటే మరోపక్క రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా రాయలు మాత్రం బరితెగించి ఏకంగా చెరువు కట్టనే ధ్వంసం చేస్తున్నారంటే ఏ స్థాయిలో కబ్జారాయుడు రెచ్చిపోతున్నారో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోని చెరువు కట్టను కాపాడాలని కోరుతున్నారు. చెరువు కట్టను ద్వంసం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## పేద ప్రజలకు అండగా ఎర్రజెండా అదే మా ఏ జెండా

### సిపిఐ చేవెళ్ల మండల నూతన కార్యదర్శి ఎం సత్తిరెడ్డి

### సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బూల్ వడ్ల మంజుల ఎన్నిక







**చేవెళ్ల జూన్ 11(ప్రజా జ్యోతి):** పేద ప్రజల తరపున ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తూ అండగా ఉంటుందని చేవెళ్ల మండల సిపిఐ పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి అన్నారు. చేవెళ్ల మండలంలోని అంబేద్కర్ భవనంలో సిపిఐ మండల మహాసభలు ఘనంగా నిర్వహించారు.ఈ మండల మహాసభలలో సిపిఐ చేవెళ్ల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. రెండవసారి మండల కార్యదర్శిగా ఏం సత్తిరెడ్డి సహాయ సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బుల్ వడ్ల మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మాట్లాడుతూ.. పేదలకు అండ ఎర్రజెండా ఇదే మా ఏ జెండా అని వారు అన్నారు. నా పై నమ్మకం ఉంచి నాకు రెండవసారి సిపిఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా నాయకత్వానికి మండల నాయకత్వానికి ప్రజా సంఘాల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నిర్మాణం కోసం ప్రజాసంఘాల నిర్మాణం కోసం మేమందరం కష్టపడి పనిచేసి పేద ప్రజలకు కష్టజీవులకు కర్షకులకు రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి పోరాడుతామని వారు ప్రకటనలో తెలిపారు.

## కేసారం వార్డులో మల్కాపూర్ ఓటర్లను చేర్చొద్దు

### చేవెళ్ల ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన కేసారం గ్రామస్తులు



**చేవెళ్ల జూన్ 11(ప్రజా జ్యోతి):** కేసారం వార్డులో మల్కాపూర్ ఓటర్లను చేర్చొదని కేసారం మాజీ సర్పంచ్ కేసారం రమేష్ అన్నారు. బుధవారం కేసారం మాజీ సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో కేసారం వార్డులో మల్కాపూర్ ఓటర్లను చేర్చొదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కు గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చేవెళ్లకు కేసారం గ్రామం ఎన్నో ఏళ్లుగా అనుబంధ గ్రామంగా ఉందని, 2018లో కేసారం గ్రామం ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడిందన్నారు. 5 ఏళ్లు గ్రామ పంచాయతీగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపాలిటీలో కేసారం గ్రామం విలీనమైందన్నారు. వార్డుల విభజనలో కేసారం గ్రామంలో 889 ఓట్లు ఉన్నాయని, 600 ఓట్లు మల్కాపూర్ వార్డు నుంచి తమ వార్డులో కలపొద్దని వేడుకున్నారు. కేసారం వార్డుకు తక్కువ పడే ఓట్లను చేవెళ్ల వార్డుల నుంచి తీసుకొని కేసారం ను వార్డుగా చేయాలన్నారు. తమ గ్రామ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా చేవెళ్లకు అనుబంధం ఉందని, పని బాట వాళ్లు, ఇతర పనులు చేవెళ్ల నుంచి చేసుకుంటామని, తమను చేవెళ్ల వార్డులోనే విలీనం చేయాలని వేడుకున్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కాసుల సుధాకర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఆశోక్ గౌడ్, రాజుగౌడ్, రవీందర్ గౌడ్, పెంటయ్య, కళ్లెంల శ్రీకాంత్, నరేందర్ గౌడ్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



రాయికోడ్ జూన్ 11 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని ధర్మపూర్ గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం భూమి పూజ చేశారు. అనంతరం ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ పాటిల్,హౌసింగ్ ఏఈ సౌమ్య, పంచాయతీ సెక్రటరీలు ఖదీర్,గోపి కృష్ణ,హనుమంతు, పార్టీ సీనియర్ నాయకులు శాంత కుమార్, వెంకట్ రెడ్డి, ఉస్మాన్, ఖజా మియా, మల్లేశం, వాహెదలి, చాంద్ సాబ్,మహేష్, ప్రకాష్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన అంగన్వాడీ సెంటర్ ..

### బోయినపల్లి ప్రభుత్వ పాటశాల లోని అంగన్వాడీ సెంటర్



సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .జూన్.11 .(ప్రజా జ్యోతి ) అందమైన ఆట బొమ్మలు, పిల్లల చిత్రాలు చూసి కార్పొరేట్ ప్లేస్కూల్ అనుకుంటున్నారా..? కాదు ఇది బోయినపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాటశాల లోని అంగన్‌వాడీ కేంద్రం.. చిన్నారులు, గర్భిణులు, తల్లీబిడ్డల సంరక్షణ కేంద్రాలుగా మారుతున్న అంగన్‌వాడీ కేంద్రాలు నేడు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మరింత సుందరంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఈ విద్య సంవత్సరం కోసం ఈ అంగన్‌వాడీ కేంద్రం ను సిబంది వినూత్నంగా తీర్చిదిద్దారు. పాత భవనానికి కొత్త రంగులు వేశారు. కావాల్సిన వసతి, సౌకర్యాలు కల్పించారు. చిన్నారులను ఆకర్షించేలా గోడలపై రంగురంగుల బొమ్మలను వేసి చూడముచ్చటగా తీర్చిదిద్దారు. దీంతో ఇన్నాళ్లూ కేంద్రాలకు వచ్చేందుకు మారాం చేసిన చిన్నారులు ఇప్పుడు సంతోషంగా హాజరవుతారని అంగన్వాడీ సెంటర్ టీచర్ పావని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## మాన్‌సూన్ రెగట్టాలో రవి కుమార్ అద్భుత ప్రదర్శన



హైదరాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి) : హుస్సేన్ సాగర్ మాన్‌సూన్ రెగట్టాలో బుధవారం రేసులో లోకల్ సెయిలర్ బన్నేవోలు రవి కుమార్ అండర్ 15 ఆప్టిమిస్ట్ ఫ్లీట్‌లో సత్తా చాటుతున్నాడు. అండర్ 15 విభాగం బాలికల్లో శ్రేయ కృష్ణ(తమిళనాడు) ఒక రేసులో 9వ స్థానానికి పడిపోయినప్పటికీ పుంజుకుని చివరి రేసులో గెలిచి గణనీయమైన తేడాతో అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ అమ్మాయి లాహిరి కొమరవెల్లి రెండో స్థానంలో ఉంది. అబ్బాయిల్లో తెలంగాణ కుర్రాడు రిజ్వాన్ మొహమ్మద్ స్వర్ణం దిశగా దూసుకెళ్తున్నాడు. అండర్ 19, 40 క్లాస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణకు చెందిన తనుజ-శ్రావణ్, దీక్షిత-గణేష్ జంటలు తొలి రెండు స్థానాల్లో నిలిచి స్వర్ణ, రజత పతకాలు దాదాపుగా ఖాయం చేసుకున్నారు. సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్‌కు చెందిన ఇషి గుప్తా, తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్‌కు చెందిన సాక్షి మండల్ ఉన్నారు.

# ప్రపంచ ప్రజలకు శత్రువు అమెరికన్ సామ్రాజ్యవాదం.

### ప్రపంచ ప్రజలకు మిత్రువు క్యూబా

### క్యూబా పై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలి..

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్



కల్హే ర్. 11. జూన్ ప్రజా జ్యోతి ప్రపంచ ప్రజలకు శత్రువుగా అమెరికన్ సామ్రాజ్యవాదం విధానాలు అవలంబిస్తుందని వాటిని ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ నారాయణఖేడ్ ఏరియా కమిటీ ముఖ్య కార్యకర్త సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది..

ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఐఎంఎఫ్ ప్రపంచ బ్యాంక్ డబ్ల్యూటీవో ఉపయోగించుకొని ప్రపంచ దేశాల పైన పెత్తనం చేస్తుందని అన్నారు చిన్నభిన్నం చేస్తుందని అన్నారు.. యుద్ధాన్ని ప్రోత్సహిస్తూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తుందని అన్నారు.. అమెరికాలో భారతదేశ విద్యార్థుల పట్ల అత్యంత కిరాతకంగా నీచాతి నీచంగా వివరిస్తుందని అన్నారు.. అయినా మోడీ అమెరికా పట్ల మెతక వైఖరి అవలంబిస్తుండని అన్నారు అయినా మోడీ ప్రభుత్వం అమెరికా వైఖరి తప్పుగట్టకపోవడం దారుణమని అన్నారు.. అమెరికాలో భారత విద్యార్థుల అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని సిపిఎం డిమాండ్ చేశారు. ప్రపంచంలో ఒక చిన్న దేశం క్యూబా. సోషలిస్టు వ్యవస్థను కాపాడుకుంటు అమెరికా సామ్రాజవాదం ఎన్ని ఆంక్షలు విధించిన ఎన్ని కుట్రలు చేసిన వాటిని తిప్పి కొట్టి ప్రపంచానికి ఒక పెద్ద సందేశం ఇచ్చిందని అన్నారు.. ప్రపంచాని అతలాకుతలం చేసిన కరోనా వైరస్ నుండి ప్రజలను కాపాడేందుకు 70 దేశాలకు క్యూబా వైద్యా బృందాలను పంపి వైద్య సేవలు అందించారని తెలిపారు.. క్యూబా విప్లవం సాధించినప్పటి నుండి నేటికీ అమెరికా ఆంక్షలు విధిస్తుందని అన్నారు ఆహార సరుకులు వైద్యం మందులు వంటి అనేక వాటిపైన ఇతల దేశాలు ఎగుమతులు చేయకుండా ఆంక్షలు విధించిందని అన్నారు.. క్యూబా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.. క్యూబా దేశం పై అమెరికా పెట్టిన ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు..

క్యూబా కు సంఘీభావంగా సిపిఎం విరాళాలు సేకరించి పంపిస్తుంది అన్నారు.. అమెరికా సామ్రాజవాదం వ్యతిరేకంగా పోరాడాలని క్యూబా కు అండగా నిలువాలని అన్నారు..

ఈ సమావేశంలో సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి ఎన్ రమేష్ నాయకులు అరుణ్ అభినవ్ చరణ్ కాన్సిరాం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# ఈజీఎస్ పనులపై వారాంతపు సమావేశం..

### నూతన ఇంద్రమ్మ ఇళ్ల పర్యవేక్షణ. ఎంపీడీవో రమేష్ బాబు.




కల్హే ర్. 11. జూన్ ట ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన ప్రాంతంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంద్రమ్మ ఇండ్లు పనుల పురోగతి ప్రతి గ్రామము వాడ జరుగుతున్న నిర్మాణంపై కల్హే ర్ ఎంపీడీవో రమేష్ బాబు సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ సూచనలు సలహాలు ఏమైనా అవసరం ఉంటే సంప్రదించగలరని ఎవరికి ఎట్టి పరిస్థితుల్లోనూ త్వరగా బిల్లులు అందిస్తామని మాయమాటలు నమ్మువద్దని తెలిపారు. కల్హేర్ మండలం మీరా□న్‌పేట ఇంద్రనగర్‌లో మార్కౌట్ చేశారు మరియు టెకెన్‌లో ఈజీఎస్ పారామితులపై వారపు సమీక్ష సమావేశం కార్మిక సమీకరణ నర్సరీ నిర్వహణ, ఇంద్రమ్మ ఇండ్లు పనుల పురోగతి పారిశుధ్యం, తాగునీటి సమస్యలు మరియు ఇతర సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో రమేష్ బాబు. ఎంపీ ఓ. ఏపీఓ. ఈసీలు.. సమావేశంలో పాల్గొన్నారు


## మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం ప్రిన్సిపాల్ జి రాములు



కల్హే ర్. 11. ప్రజాజ్యోతి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ జి.రాములు ప్రకారం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపల్ రాములు మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ మరియు 6,7,8 తరగతిలో మైనారిటీ సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఇంటర్ ఫస్ట్యయర్ లో ఎం.ఈ.సి(%వీజుజ%), సి.ఈ.సి(%జజుజ%) గ్రూపులు ఉన్నాయన్నారు. ఫస్ట్ ఇయర్ లో మొత్తం-60 మైనారిటీ సీట్లకు గాను కొన్ని మైనారిటీ సీట్లు మాత్రమే మిగిలి ఉన్నట్లు వాటికి అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు చెప్పారు. దరఖాస్తులు వ్యక్తిగత0గా స్కూల్ కు వచ్చి అప్లై చేసుకోవచ్చన్నారు. కావాల్సిన పత్రాలు : 1.ఆధార్ నకలు , 2.రెండు ఫోటోలు , 3.ఫోన్ నెంబర్. మరిన్ని వివరాలకు బాలుర పాఠశాల/కళాశాల: 9676656592/ 7995057963, లో సంప్రదించాలని కోరారు

## రాజీమార్గం రాజ మార్గం. జాతీయ లోక్ అదాలత్ జూన్ 14, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్సై వెంకటేశం. కల్హేర్




కల్హేర్.11. జూన్ప్రజా జ్యోతి జూన్ 14, శనివారరంలిజాతీయ లోక్ అదాలత్ రాష్ట్రవ్యాప్తంగా మరియు సంగారెడ్డి జిల్లాలోని న్యాయస్థానాల్లో నిర్వహించబడుతోంది. కల్హే ర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం పత్రిక ప్రకటన విడుదల చేసింది కల్హే ర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న కొన్ని కేసులు ౧ ముఖ్యంగా ట్రాఫిక్ చలాన్లు, చిన్నపాటి ఫిర్యాదులు, పౌర వివాదాలు ౧ పరస్పర ఒప్పందం ద్వారా త్వరితంగా పరిష్కరించబడతాయి జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, సులభంగా పరిష్కారమవుతాయి. కేసు పరిష్కారం అయిన వెంటనే న్యాయబద్ధమైన తీర్పులు ఇవ్వబడతాయి. ప్రజల సమయాన్ని, ఖర్చును ఆదా చేసే ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలనిప్రజలకు విజ్ఞప్తి. చలాన్లు, ఇతర కేసులు గురించి సమాచారం తెలుసుకోవడానికి కల్హే ర్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరుతున్నాము. సబ్ -ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కల్హే ర్ పోలీస్ స్టేషన్ సంగారెడ్డి జిల్లా

# వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్” అవగాహన.

**నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో నిర్వహణ**

**ఏ డి ఏ నూతన్ కుమార్**




**కల్హేర్. 11. జూన్ ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణ డివిజన్ పరిధిలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. నారాయణఖేడ్ డివిజన్‌లోని నారాయణఖేడ్ మండలంలోని కిషన్ నాయక్ తండా మాన్య నాయక్ తండా గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమలో పాల్గొన్న జాతీయ చిరుధాన్యాల పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డా. అరుణ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు గురించి, ఉపయోగల గురించి, చిరుధాన్యాలలో ఉండే పోషకాల గురించి మరియు కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాల గురించి వివరించి, రాబోయే కాలంలో చిరుధాన్యాల అవసరం చాలా ఉంటుంది కాబట్టి రైతులు చిరుధాన్యాల సాగు చేయాలని కోరారు. జొన్నలు పంటలో సుద్ధరించిన జాతులు, సాగు పద్ధతులు, మరియు విలువ జోడింపు గురించి చక్కటి వివరణ ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి శంకర్ గారు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, వ్యవసాయ ఇన్‌పుట్స్ కొనుగోలు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, లైసెన్స్ కలిగిన డీలర్ల నుంచే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఎంఆర్పీ ధరలకే కొనుగోలు చేయాలి మరియు కొనుగోలు చేసిన వాటికి బిల్లులు సేకరించి పంట కూర్చే వరకు భద్రంగా ఉంచుకోవాలి అని స్పష్టం చేశారు. అలాగే, రైతులకు అవసరమైన పచ్చిరొట్టే విత్తనాలను సమయానుకూలంగా అందుబాటులోకి తీసుకురాబోతున్నామని హామీ ఇచ్చారు.%+%.

శైలజ ఉద్యనా శాస్త్రవేత ఖరీఫ్ సీజన్ లో కూరగాయలు అధిక లాభాలను తీసుకురావడానికి అనువుగా ఉంటాయి. హార్టికల్చర్ అధికారి పండరి మాట్లాడుతూ ఈ కాలంలో పెంచగల కూరగాయలు దోసకాయ, సొరకాయ, కీరా, ముల్లంగి, బీరకాయ, ఆకు కూరలు, గుమ్మడికాయ, బెండకాయ తెలియచేసారు. మరియ మామిడి చెట్ల కత్తిరింపు (ప్రూనింగ్) గురించు చెప్పారుపాత, వృద్ధ కొమ్మలను తొలగించాలి.అలాగే ఆయిల్ పామ్ పంట గురించి వాటి ఉపయోగం, ప్రభుత్వం అధించే సబ్సిడీ ని వినియోగించు కోవాలని చెప్పడం జరిగింది వి. రమేష్ పంటల యాజమాన్యం శాస్త్రవేత్త మాట్లాడుతూ ప్రతి ఒకరు మట్టి పరీక్షలు చేసుకొని దానికి తగ్గట్టుగా ఎరువులు వాడాలని,

నారాయణఖేడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. నూతన్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఖరీఫ్ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, వేసవి దుక్కులు, నాణ్యమైన విత్తనాలు ఎంపిక, విత్తనశుద్ధి, అంతర పంటలు, పంట మార్పిడి సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలు గురించి మరియు వరి అన్నంతో పోలిస్తే చిరుధాన్యాలలో ఎన్నో రకాల పోషకాలు మెండుగా ఉంటాయాని తెలియజేశారు. వివిధ రకాల గవర్నమెంట్ స్కీమ్స్ గురించి కూడా ప్రజలలో అవగాహన కల్పించారు. వ్యవసాయ ఇన్‌పుట్స్ కొనుగోలు విషయంలో జాగ్రత్తగా ఉండాలని, లైసెన్స్ కలిగిన డీలర్ల నుంచే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఎంఆర్పీ ధరలకే కొనుగోలు చేయాలి మరియు కొనుగోలు చేసిన వాటికి బిల్లులు సేకరించి పంట కూర్చే వరకు భద్రంగా ఉంచుకోవాలి అని స్పష్టం చేశారు. అలాగే, రైతులకు అవసరమైన పచ్చిరొట్టే విత్తనాలను సమయానుకూలంగా అందుబాటులోకి తీసుకోని వచ్చాము అని పర్యావరణం కలుషితం కాకుండా కాపాడుకోవాలని భూమి కాలుష్యం వాతావరణ కాలుష్యం నీటి కాలుష్యం వాటి గురించి వివరిస్తూ రసాయన ఎరువు లను తగ్గించుకుంటూ సేంద్రియ వ్యవసాయం ఎక్కువగా సాగు చేయాలని భూసార పరీక్షలు చేసిన తర్వాతనే రసాయనక ఎరువులను వాడాలని దానికి అనుగుణంగానే పెట్టుబడిని తగ్గించుకోవాలని తెలుపుతూ వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు పాటిస్తూ వర్షపాతం 60 ఎంఎం పడిన తర్వాతనే విత్తనాలను విత్తుకోవాలని చెప్పడం జరిగినది అన్ని కంపెనీల డి ఏ పి ఒకటే విధంగా పనిచేస్తుందని మార్కెట్లో అందుబాటులో ఉన్న డిఏపిని వాడుకోవాలని భూసారం పెంచుకోవాలని భాస్వరం ఇచ్చే ఎరువులను దుక్కిలోనే వేసుకోవాలని చెప్పడం జరిగినది ప్రతి ఒక్కర పర్యావరణాన్ని కాపాడుకోవాలని సమతుల్యతను పాటించాలని చెప్పడం జరిగినది విత్తనశుద్ధి మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ రైతులు రైతుల సందేహ నివృత్తి, మరియు ప్రత్యక్ష పరస్పర చర్చలు

# ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసమే సమగ్ర శిక్షణ

**మండల ప్రత్యేక అధికారి మాధవరావు**

**ఎంపీడీవో శైలజ**

**శిక్షణ పొందిన సిబ్బందితో నాణ్యమైన పనుల నిర్వహణ**

**ఉపాధి హామీ పనులపై శిక్షణ కార్యక్రమం**



**యాచారం, జూన్ 11 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పనులపై సమగ్రమైన శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగాను సమర్థవంతంగాను అమలు చేయవచ్చని మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో శైలజ అన్నారు. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం ద్వారా నిర్వహిస్తున్న పనులపై బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఫారం పాండ్ పనులు, పొదలు, మొద్దులు తొలగింపు, రాతి కట్టలు, భూమిని చదును చేయుట, రైతుల భూములలో చిన్న ఊట కుంటలు, టెర్రెసింగ్ పనులు ఇతర అన్ని పనులు విధానాల్లో అనుసరించే విధివిధానాలపై శిక్షణను ఇచ్చారు. మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో మాట్లాడారు. కూలీలు నిర్వహించిన పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించి ఎప్పటికప్పుడు నివేదికలను పొందుపరచాలని సూచించారు. శిక్షణ పొందిన సిబ్బంది పనుల్ని నాణ్యతతో నిర్వహించగలుగుతారన్నారు. పనులకు వచ్చే కూలీల నమోదు, పని ప్రదేశంలో. కూలీలకు పని ప్రదేశంలో మెరుగైన వసతుల్ని కల్పించాలని సూచించారు. పనుల్లో ప్రామాణికమైన కొలతల్ని ఏ విధంగా నమోదు చేసుకోవాలో సమగ్రంగా వివరించామని అన్నారు.

పనుల కోసం కూలీలను మరింతగా సన్నద్ధం చేసి నిర్ణీత పని దినాలలో పనులు కల్పించే బాధ్యత ఉపాధి హామీ సిబ్బందిది అన్నారు. శిక్షణలో ఎంపీఓ శ్రీలత, ఉపాధి హామీ ఇంజనీరు శివ శంకర్ రెడ్డి, ఏపీఓ లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అప్రోచ్ రోడ్డు నిర్మాణం పై వివరాలు సేకరించిన. నారాయణఖేడ్.ఆర్డీవో. డి.అశోక చక్రవర్తి



**కల్హేర్. 11.జూన్ ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ సందర్శించిన ఆర్డీఓ నారాయణఖేడ్ గ కల్హేర్ లోని కమ్యూనిటీ హెల్త్ దవాఖానకు వెళ్లే అప్పోరోచ్ రోడ్డు మార్గం గురించి వివరాలను అడిగి తెలుసుకున్న ఆర్డీవో బి అశోక చక్రవర్తి. పర్యవేక్షణ. సందర్భముగా స్థానిక కల్హేర్ తహసిల్దార్ కే. శివ శ్రీనివాస్ తో కలిసి స్థానిక నాయకులైన వారితో చర్చించి నువ్వైనా మార్గాన్ని సులువు చేయడానికి వారితో చర్చించి పూర్తి వివరములు తెలుసుకున్నారు. కమ్యూనిటీ సెంటర్ ఆసుపత్రి వైద్యుడు. అనిల్ రెడ్డి. అతని సిబ్బంది . కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అందిస్తున్న సౌకర్యాలు రోగుల యొక్క నమోదు అందుబాటులో ఉన్న పరికరంలో ఆక్సిజన్ యొక్క మోతాదు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత. మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ కలరా వంటి తమ సిబ్బందితో పూర్తి అవగాహన రోగులకు అన్ని రకముల సౌకర్యాలు అందించడానికి మేము ముందున్నామని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ తెలిపారు.మరియు రాజకీయ ప్రతినిధులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూరుగుల పోచయ్య.. నవ యువ నాయకుడు గైని దేవి దాస్ . రమేశ్ గౌడ్. తదితర నాయకులతో మరియు కల్హేర్ గ్రామస్తులతో కూడా సంభాషించారు అనువైన మార్గాన్ని మలు చేయడానికి ఉన్నత అధికారులకు సమస్యపై తెలియజేస్తామన్నారు తాసిల్దార్ సిబ్బంది మరియు కమ్యూనిటీ సిబ్బంది పాల్గొన్నారు

# రైతులకు అందుబాటులో జనుము జీలుగా విత్తనాలు

**ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి**



**చేవెళ్ల జూన్ 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని రైతులకు రాయితీపై జనుము జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి తెలిపారు. చేవెళ్ల మండలంలోని ముడుమ్యాల సొసైటీ నందు, చేవెళ్ల క్లస్టర్, ఆలూరు క్లస్టర్, దేవుని ఎర్రవల్లి, గుండాల, ఖానాపూర్ రైతు వేదికల వద్ద రైతులు విత్తనాలు తీసుకోవాలని సూచించారు. జనుము 300 క్వింటాల్, జీలుగా 30 క్వింటాల్ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జనుము 40 కేజీల ప్యాకింగ్ ధర 5020 రూపాయలకు గాను సబ్సిడీపై 2510, జీలుగా 30 కేజీల ప్యాకింగ్ 4275 రూపాయలకు గాను సబ్సిడీపై 2137.50 రూపాయలకు అందజేస్తున్నారని ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుబుక్ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని సంబంధిత రైతు వేదికలో ఏఈఓ దగ్గర 12 వ తేదీ ఉదయం 9 గంటలకు పర్మిట్ జనరేట్ చేయించుకోవాల్సిందిగా కోరారు. పర్మిట్ జనరేట్ స్లిప్పులను తీసుకొని పిఎసిఎస్ ముడిమ్యాల సొసైటీ నందు విత్తనాలను తీసుకోవాలని కోరారు. ఒక పాస్ బుక్ లో ఎంత భూమి ఉన్న ఒక బస్తా విత్తనాలు ఇస్తారని రైతులు ఈ విషయం గమనించాలని సూచించారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే

దేవరకద్ర జూన్ 11 ప్రజా జ్యోతి పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం కౌకుంట్ల మండల కేంద్రంలో వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. తదుపరి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకై భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని ఆయన అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు, గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో కౌకుంట్ల మండల కేంద్రంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన తెలిపారు.

మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి



చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరై, ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్లు, ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి లబ్ధిదారులకు కుట్టు మిషన్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తదుపరి గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని



తీసుకొని రావడం జరిగింది అని ఆయన అన్నారు. భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి స్వప్న కిషన్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ కథలయ్య మాజీ ఎంపిటిసి ఆంజనేయులు తహసిల్దార్ సుందరరాజు ఉప తాసిల్దార్ ఆంజనేయులు పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 11 (ప్రజా జ్యోతి): రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరిని మక్తల్ పట్టణ కేంద్రంలోని ఆయన స్వగృహంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తాను కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి,క్యాబినెట్ మంత్రి ఉండడంతో జిల్లా అభివృద్ధికి పుష్కలంగా నిధులు తీసుకొచ్చి జిల్లా అభివృద్ధి చేసుకోవచ్చని జిల్లాలో ఉన్న సమస్యలను ప్రతి ఒక్కటి ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ఈ జిల్లాను అన్ని రకాలో అభివృద్ధి చేస్తానని అన్ని వేళలో జిల్లా అభివృద్ధికి మీ సహాయ సహకారాలు తీసుకుంటానని ఆమె మంత్రితో అన్నారు.

## నూతన ఎ . ఎమ్ . ఎస్ హై స్కూల్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జూన్ 11(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం125 డివిజన్ గాజులరామారం పరిధిలో షీప్ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రషీద్ కుమారుడు సయ్యద్ ఇమ్రాన్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎ . ఎమ్ . ఎస్ హై స్కూల్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి, జై రామ్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ బుచ్చి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎం. డి లాయక్, గణేష్ మరియు గఫ్ఫార్, అజయ్, అమీర్ అలీ పాల్గొన్నారు.

## బాలాజీ సీతారాం స్వీట్ హౌస్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జూన్ 11(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరై బాలాజీ సీతారాం స్వీట్ హౌస్ ను ప్రారంభించారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ స్వీట్ హౌస్ నిర్వాహకులను అభినందించారు..ఈ కార్యక్రమంలో షేక్ జాంగిర్, అనిఫ్ ఫాతీమ, సయ్యద్ ఖాజా మీయ,బోరంరా, కిషోర్, వైష్ణవ్,మహమ్మద్ తౌఫిక్, మహమ్మద్ రజాక్, మోటే శ్రీనివాస్,మహమ్మద్ షాకీర్, సూర్య భారత్ గౌడ్,రామకృష్ణ రెడ్డి, అఖిల్ సాయి గౌడ్, హీరలాల్, మనోహర్, దినేష్ పాటు తదితరులు పాల్గొన్నారు..

## స్మశాన వాటికలో అభివృద్ధికి అయిదు లక్షల విరాళాలు అందజేసిన కేశవా రెడ్డి

### చిన్నతోకట్ట స్మశాన వాటికలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదా కేశవా రెడ్డి..



సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్ 11(ప్రజా జ్యోతి ): న్యూ బోయినపల్లి చిన్నతోకట్ట స్మశాన వాటికలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తనవంతుగా అయిదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవరెడ్డి తెలిపారు. జీఏం అంజయ్య స్మారక హిందూ స్మశాన వాటిక కమిటీ ఆధ్వర్యంలో స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమానికి హాజరైనా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి , అభివృద్ధి పనులను కమిటీ ప్రసిడెంట్ కొండల్ యాదవ్ తో కలిసి బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా కేశవ రెడ్డి మాట్లాడుతూ.. సదా కుటుంబం. మాజీ ఎమ్మెల్సీ కనుకుల జనార్దన్ రెడ్డి కుటుంబము తరవున స్మశాన వాటికలో వివిధ మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. తన వంతుగా ఐదు లక్షల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి. జంపన ప్రతాప్ బీజేపీ నాయకుడు భానుక మల్లికార్జున.. స్థానిక నాయకులు ముప్పిడి మధుకర్. అశోక్ . స్మశాన వాటిక కమిటీ సభ్యులు. %రూ%.విజయ్ బాబు సదానంద్ . గోపి ,మల్లెల బాబు రావు , రామారావు ,యాదవ రావు వార్డా రాణి వరప్రసాద్ . సాయి కుమార్ రాహుల్ ముకేశ్ యాదవ్ చంద్రమోహన్ జైహింద్ కుమార్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బాపు వెంటే మేము

### గులాబీ దళపతికి మద్దతుగా

### కుత్బుల్లాపూర్ నుంచి భారీగా తరలిన బిఆర్ఎస్ సైన్యం



కుత్బుల్లాపూర్ జూన్ 11(ప్రజా జ్యోతి) కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవనున్న నేపథ్యంలో గులాబీ దళపతి మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో బిఆర్కే భవన్ కు తరలివెళ్లగా, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బిఆర్కే భవన్ వరకు భారీ సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మద్దతుగా ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణులు మదన్ నాయి నీ ఘనంగా సన్మానించారు



కుత్బుల్లాపూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో బుధవారం పంబీ శ్రీనివాస్ నాయి నాయి బ్రాహ్మణుల సమస్యలను వివరించి మదన్ నాయి పలు సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా మదన్ నాయి మాట్లాడుతూ యావత్ తెలంగాణ నాయి బ్రాహ్మణ లు సన్మానించడం జరిగింది. నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రత్యేక జీవో వచ్చేంతవరకు మదన్ నాయి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రత్యేక జీవో తెస్తానే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంబి శ్రీనివాస్, రఘు నాయి, మహేందర్ నాయి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గుండుమాల్ మండల ప్రజల, వ్యవసాయ పండుగ, (ఏరువాక పౌర్ణమి )

**గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకున్న గ్రామల, ప్రజలు రైతులు ఎద్దుల బండిల తో ఊరేగింపు కొనసాగించారు.**

**వర్షాలు జోరుగా కురవాలి, పండిన ప్రతి పంటకు అధిక ధరలు ఉండాలి**



గుండుమాల్ ప్రతి నిధి జూన్ 11 ( ప్రజా జ్యోతి) సాధారణంగా మనం మత సంబంధమైన పండుగలు, జాతీయ పండుగలు, పూజలు, నోములు, వ్రతాలు వంటివి ఎన్నో చేసుకుంటూ ఉంటాము. కానీ రైతులకు మాత్రమే ప్రత్యేకమైన ఓ పండుగ ఉంది. 'ఏరువాక పున్నమి' పేరిట జరుపుకునే ఈ పండుగ విశేషాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

మన దేశం వ్యవసాయ ఆధారిత దేశం. దేశ ప్రగతి మొత్తం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉంటుంది. అందుకే మన దేశంలో జై జవాన్ జై కిసాన్ అన్నారు పెద్దలు . అలాంటి అన్నదాతలకు ప్రత్యేకమైన పండుగ ఒకటుంది. అదే ఏరువాక పౌర్ణమి.ఏరువాక పౌర్ణమి ఎప్పుడు వస్తుంది? జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమి అని అంటారు. ప్రతి ఏడాది జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి రోజును మనం ఏరువాక పౌర్ణమిగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తోంది. ఈ ఏడాది జూన్ 11వ తేదీన జరుపుకోనున్న ఏరువాక పౌర్ణమి విశేషాలను తెలుసుకుందాం.

**ఏరువాక పౌర్ణమి అంటే?**

రోళ్ళు పగిలే రోహిణి కార్తె వెళ్లి, తొలకరి చినుకులను తెచ్చే మృగశిర కార్తె రాకను స్వాగతిస్తూ జరుపుకునేదే ఏరువాక పౌర్ణమి. వర్ష ఋతువు ప్రారంభంలో వచ్చే ఏరువాక పౌర్ణమి రోజు రైతులు ఎద్దులను, నాగలిని పూజించి దుక్కి దున్నడం ప్రారంభించేవారని వివరించారు.

ఏరువాక పౌర్ణమి సహజంగా కర్షకుల పండుగ. భూదేవిని నమ్ముకొని పంటలు పండించే రైతులు వర్ష ఋతువు ఆరంభంలో తొలకరి చినుకు కోసం ప్రార్థిస్తూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండి దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఏరువాక పౌర్ణమి రోజును వేడుకగా జరుపుకుంటారు.

# వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి,జూన్ 11 (ప్రజాజ్యోతి): డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డి పి అండర్ హైటెక్ -సిటీ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఏసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీ తో, సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు.పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డీసీపి తులసి రామ్, ఏసీపి వెంకట రమణ,టీపిఎస్ సంతోష్, ఎస్ఎన్డిపి ఏఈ లు పవన్, యుగేందర్, రామచంద్ర మూర్తి అయ్య,డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కే రాంచందర్, శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కొత్త రమేష్, అందేల కిరణ్, సాయి, బ్యాండ్ రమేష్,రాకేష్, హరీష్, శశాంక్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటుకు 16 లక్షలు విరాళం

**చేవెళ్ల ఏసిపికి 16 లక్షల చెక్కు అందజేసిన మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి**




చేవెళ్ల జూన్ 11(ప్రజా జ్యోతి): చేవెళ్ల గ్రామంలోని ప్రతి కాలనీలో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటుకు పద్మావతి కన్వెన్షన్ సహకారంతో చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి 16 లక్షలు విరాళంగా అందజేశారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని పద్మావతి కన్వెన్షన్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుకు చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కు 16 లక్షల చెక్కును మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి అందజేశారు. గ్రామంలో ప్రతి కాలనీలో, మల్కాపూర్ గేటు నుండి బీజాపూర్ రహదారిపై దామరగిద్ద గేటు వరకు, మల్ రెడ్డి గూడ గేటు నుండి షాబాద్ చౌరస్తా మీదుగా దేవుని ఎర్రవల్లి గేటు వరకు శంకర్పల్లి రోడ్డుపై కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసులను కోరారు. ఈ సందర్భంగా ఏసిపి కిషన్ గౌడ్ మాట్లాడుతూ... సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డిని అభినందించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు గుండాల రాములు, రవీందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, కనకమామిడి మల్ రెడ్డి, రవీందర్, గని, ప్రశాంత్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్ .11 (ప్రజా జ్యోతి): విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక,బోయినపల్లి లోని విద్యుత్ సబ స్టేషన్ కార్యాలయం లో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు బోయినపల్లి డివిజినల్ ఇంజనీర్ గోపాల్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశం శుక్రవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సమావేశము జరుగనున్నది , సుదీర్ఘ కాలంగా నెలకొన్న సమస్యలు , సాంకేతిక సమస్యలు , బిల్లుల హెచ్చు తగ్గుల సమస్యలు , ప్యానల్ బోర్డు , ట్రాన్స్ఫార్మర్లు , కొత్త మీటర్ల ఏర్పాటులో అధికారులు , సిబంది వేధింపులు , అక్రమ వాసులపైనా నివేదికలు అధికారులకు ఈ పరిష్కార వేదికలో వినియోగ దారులు అందజేయవచ్చునని తెలిపారు . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . సమస్యలు వీలైనంత త్వరిత గతిన పరిష్కారమౌతాయని అవకాశం ఉంటే అప్పుడే పరిష్కారమువుతాయని వెల్లడించారు విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత పిర్యాదులు, సమస్యలు దాఖలు చేసుకొనే వీలుందన్నారు.

# బిఆర్ కే భవన్ వద్ద కేసీఆర్ మద్దతుగా శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీనాయకులు



శేరిలింగంపల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించడానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి సంఘీభావంగా ట్యాంక్ బండ్ వద్ద గల బి ఆర్ కే భవన్ కు చేరుకున్నారు కాళేశ్వరం కమిషన్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, మిద్దెల మల్లారెడ్డి అధ్వర్యంలో కెసిఆర్ కి మద్దతుగా వేలాది మంది శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...14 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించిన తెలంగాణ మరి తొమ్మిదిన్నర సంవత్సరాలు అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ను నెంబర్ వన్ గా నిలబెట్టిన మహా నాయకుడు కేసీఆర్ అలాంటి వారిని ఏదో లక్ష కోట్లు అవినీతి జరిగిందని లేనిపోని సొల్లు మాటలు చెప్పి, బట్ట కాల్చి మీద వేసి దోషి గా నిలబెట్టి విచారణకు పిలవడం చాలా దారుణం ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ కు ప్రజలు మద్దతు ఉన్న గొప్ప నాయకుడు ఆయనని ఎవ్వరూ ఏమి చెయ్యలేరు అని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలించడం చేతకాక. కేసీఆర్ బలపడు తున్నారు బి ఆర్ ఎస్ పార్టీ బలపడి మళ్ళీ అధికారం లో కి వస్తుందని భయపడి ఇలాంటి కుటిల రాజకీయ నీతి నీ అనుసరిస్తున్నారు అని ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారు అని కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రం కీ శ్రీరామరక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులకు తోడ్పడాలని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, న్ ఎం సి మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అంజాద్ పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సార్

### సంఘీభావంగా బీఆర్‌కే భవన్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)

కమీషన్ విచారణ అనంతరం బంజారా హిల్స్ నంది నగర్ లోని నివాసానికి చేరుకున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ మర్యాద పూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

## మహిళా వ్యాపారవేత్తల కోసం డైనమిక్ కలెక్టివ్ ప్రారంభం



హైదరాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి) :మహిళల మార్గదర్శక సమూహం అయిన దేవి(డీఈడబ్ల్యూఐ-డైనమిక్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఉమెన్ ఇన్నోవేటర్స్) తమ లోగోను మంగళవారం నగరంలో ఆవిష్కరించినట్లు సలహాదారులు మడిపడిగె రాజు, వైస్ చైర్‌పర్సన్ డా.కళ్యాణి గుడుగుంట్ల, వ్యవస్థాపకులు డా.సౌమ్య కొల్లి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ డా.నీలిమ వేముల చేత స్థాపించబడిన ఈ సంస్థ, ఎపెక్స్ చైర్‌పర్సన్ సత్యవతి ప్రసన్న మదిపడిగె(ఎంఎంఎన్-మీటింగ్ మిలియన్స్ నెట్‌వర్క్) మార్గదర్శకత్వంలో రూపు దిద్దుకుందన్నారు. వివిధ వృత్తిపరమైన, వ్యాపార నేపథ్యాల నుండి వచ్చిన మహిళలు కనెక్ట్ అవ్వడానికి, సహకరించడానికి, వృద్ధి చెందడానికి ఒక బలమైన వేదికను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. వివిధ వృత్తుల నుండి వచ్చిన మహిళలందరికీ దేవి సభ్యత్వం అందుబాటులో ఉంటుందన్నారు. దేవి అధికారిక గ్రాండ్ లాంచ్ ప్రముఖుల సమక్షంలో జూన్ 27న 108 మంది వ్యవస్థాపక సభ్యుల సమావేశంలో జరుగుతుందన్నారు. ఆసక్తిగల మహిళలు ఫోన్ : 9885657619, 9393393633 నంబర్‌లలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# పాత్రికేయుల పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో సగం ఫీజు రాయితీ తెలంగాణ సర్కారు నిర్ణయం



శేరిలింగంపల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి): ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరిన హెచ్‌యూజే %-% టీడబ్ల్యూజేఎఫ్ నేతలుసానుకూలంగా స్పందిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన హైదరాబాద్ డీఈవో రోహిణి ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకో వాలని విజ్ఞప్తి చేసిన హెచ్‌యూజే టీడబ్ల్యూజేఎఫ్ నేతలుతెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఒక శు భవార్తను అందించింది.నగరాలు, పట్టణాల్లో విద్య వ్యాపారంగా మారిన ఈ తరుణంలో, సామాన్య, మధ్యతరగతి వర్గాలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో తమ పిల్లలను చేర్పించలేని పరిస్థితులు నెలకొన్నాయి.ఈ నేపథ్యంలో,వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీని ప్రభుత్వం ప్రకటించింది.ఈ మేరకు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిణి రోహిణి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలి స్టుల పిల్లలకు ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం వరకు రాయితీ కల్పించాలని డీఈవో ఆర్. రోహిణి యాజమా న్యాలకు సూచించారు.దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఆమె నిన్న విడుదల చేశారు.ఈ అంశంపై హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (హెచ్‌యూజే %-% టీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షుడు బి. అరుణ్ కుమార్,కార్యదర్శి బి. జగదీశ్వర్ చేసిన విజ్ఞప్తి మేరకు డీఈవో రోహిణి సానుకూలంగా స్పందిస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఈఓఎస్ (ఎంఈవో)లు తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.ఈ సందర్భంగా డీఈవో రోహిణికి హెచ్‌యూజే టీడబ్ల్యూజేఎఫ్ నేతలు అరుణ్ కుమార్,జగదీశ్వర్‌లు కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఈ అవకాశాన్ని హైదరాబాద్‌లోని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పూర్వ ప్రాథమిక విద్యాభివృద్ధికి అంగన్వాడీల కృషి

### సిడిపిఓ వినీతాదేవి

### ప్రీ స్కూల్ పూర్తయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే

### పిల్లల్లో పెంపొందించే క్రమశిక్షణ ప్రశంసనీయం

### అంగన్వాడీ సిబ్బందిని ప్రశంసించిన హెచ్ఎం, పేరెంట్స్



యాచారం, జూన్ 11 (ప్రజాజ్యోతి): ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలు పిల్లల పూర్వ ప్రాథమిక విద్యాభివృద్ధికి నిరంతరం కృషి కృషి చేస్తున్నాయని సిడిపిఓ వినీతాదేవి అన్నారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం నానక్ నగర్ లో అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ వినీత దేవి ఆధ్వర్యంలో పిల్లలతో కలిసి పూర్వ ప్రాథమిక విద్య, గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అంగన్వాడిలో పిల్లల్ని చేర్పించడం, ప్రీస్కూల్ సిలబస్, ప్రీస్కూల్ కార్యక్రమాలు ఇతర అంశాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం సిడిపిఓ మాట్లాడారు. మూడేళ్ల వయసున్న పిల్లల గృహాలను సందర్శించి వారిని అంగన్వాడీలో నమోదు చేసుకున్నట్లు చెప్పారు. అంగన్వాడీలో ప్రీ స్కూల్ పూర్తయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించామన్నారు. అనంతరం ఐదేళ్ల పిల్లల్ని హెచ్ఎం ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్లో చేర్పించామని చెప్పారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల్లో పెంపొందుతున్న క్రమశిక్షణ, విద్యా కార్యక్రమాలపై అంగన్వాడీ టీచర్లు ఆయాను హెచ్ఎంతో పాటు తల్లిదండ్రులు ప్రశంసించారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం మోహన్, సూపర్వైజర్ తులసి, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్యే శ్రీ గణేష్

పవర్ బోర్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ ..



సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్.11 (ప్రజా జ్యోతి ): కంటోన్మెంట్ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారమే లక్షంగా పని చేస్తునట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు . కంటోంమ్నెట్ నియోజక వర్గం పరిధిలోని బొల్లారం అంబేద్కర్ నగర్ కాలనీ వాసుల నీటి కష్టాలు తీర్చడం కోసం ఏర్పాటు చేస్తున్న పవర్ బోర్ ను కాలనీవాసులు, కాలనీ పెద్దలతో కలిసి ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ .. కంటోన్మెంట్ ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడమే తన లక్ష్యం అని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తయారు చేయడానికి కృషి చేస్తున్నానని, అన్నారు ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్నా తను ఎప్పుడూ అందుబాటులోనే ఉంటానని అన్నారు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని సివిల్ ఏవియేషన్ మిలిటరీ స్థలాలలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న దాదాపు 11వేల మంది పేద కుంటుంబాల సొంత ఇంటికల నెరవేర్చేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనేతానని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాలు కూడా సమర్పించినట్లు తెలిపారు

# నేటి నుండి పాఠశాలలు పునః ప్రారంభం

**నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం**

**ఈ విద్యా సంవత్సరంలో 230 రోజుల పనిదినాలు**

**ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాలు అమలు చేయాలి**

**డి.ఈ.ఓ రమేష్ కుమార్**





నాగర్ కర్నూల్ : జూన్ 11(ప్రజా జ్యోతి నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకున్నామని,సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించడమే ధ్యేయమని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు.గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని,విద్యా సంవత్సరం ప్రారంభం రోజు పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకున్నామని,జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశు భ్రంగా ఉండేలా, చక్కని వాతావరణం కల్పించేలా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు డి.ఈ.ఓ తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలూ లేకుండా ఫర్నిచర్, తరగతి గదుల పరిశుభ్రత సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని,ఈ నూతన విద్యా సంవత్సరం 2025-26 విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు పాఠశాలల ప్రారంభం నుంచే చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా గత నెలలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల ందరికీ రెండు విడతలుగా సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణా తరగతులను పూర్తి చేయడం జరిగిందన్నారు.

పాఠశాల ప్రారంభంలో బోధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చర్యలు,మెలకువలు,సబ్జెక్టులవారిగా వివరించేందుకు ఉపాధ్యాయులకు రెండు దశల్లో శిక్షణా తరగతులు చేపట్టామన్నారు.ఈ ఏడాది పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు జూన్ 6వ, తేదీ నుంచి అన్ని గ్రామాల్లో బడిబాటద్వారా ప్రచారం జరిగిందని,దీంతోపాటు అంగన్వాడీలో చదివిన పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే ప్రక్రియ సాగుతోందని,ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలు,విద్యా బోధన గురించి వివరించి,గత ఏడాది కంటే విద్యార్థులు ఎక్కువ విద్యార్థులు చేరేలా కృషి చేయడం జరిగిందని

ఈ ఏడాది విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు మెరుగైన ఫలితాల సాధన కోసం విద్యా సంవత్సరం ఆరంభం నుంచే సబ్జెక్ట్ టీచర్లకు బాధ్యత అప్పగిస్తామని,పాఠ్యాంశాలు బోధించిన వెంటనే అదనపు స్టడీ అవర్స్ నిర్వహించడం, ప్రతి పాఠంపై పరీక్ష పెట్టడం వంటి ప్రణాళికలను అమలు చేసి పదో తరగతిలో కూడా గత ఏడాది కంటే మెరుగ్గా ఫలితాలు ఉండేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామన్నారు.నూతన విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాదిలో విద్యార్థులకు మొత్తం 230 పనిదినాలు విద్యాశాఖ ఖరారు చేసిందని,పాఠశాలల పని దినాలలో ప్రాథమిక పాఠశాలలు ఉ : 9:00 గంటల నుంచి సా: 4:00 గంటల వరకు కొనసాగుతాయని,ఇక ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలు ఉ : 9:00 నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు నడవనున్నట్లు డిఇఓ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజు కనీసం 90 శాతం విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.ఇక పదో తరగతి విద్యార్థులకు 2026 జనవరి 10లోగా సిలబస్

పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని,1 నుంచి 9 తరగతుల విద్యార్థులకు సిలబస్ను ఫిబ్రవరి 28 లోగా పూర్తి చేసి,పాఠశాలల్లో ప్రతి రోజు 5 నిమిషాలు యోగా,ధ్యానం చేయించాలన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం పదో తరగతి చదివే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు 2026 మార్చిలో జరగనున్నాయని,ప్రతి రోజు 30 నిమిషాలపాటు విద్యార్థుల చేత చదివించేలా ప్రతి పాఠశాల స్థాయిలో అకాడమిక్ క్యాలెండర్ షెడ్యూల్ను రూపొందించి,ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో పాఠశాల స్థాయిలో ఆటల పోటీలు,ఆగస్టు మూడో వారంలో జోనల్ టోర్నమెంట్స్ నిర్వహించి జిల్లా సెలక్షన్స్ పూర్తి చేయాలని,ప్రతి నెలా మూడో శనివారం రోజు తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించాలని, రోజుకు 30 నిమిషాలపాటు పాఠ్యపుస్తకాలు, స్టోరీబుక్స్,దినపత్రికలు,మ్యాగ్జిన్ల వంటి వాటిని విద్యార్థుల చేత చదివించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## రొమ్ము క్యాన్సర్ అవగాహన ప్రచారాన్ని ప్రారంభించిన ఉపాసనా



హైదరాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి) : హెల్త్ కేర్ టెక్నాలజీలో అగ్రగామిగా ఉన్న ఫ్యూజీఫిల్మ్ ఇండియా తాజాగా 'త్వరగా గుర్తించండి, త్వరగా పోరాడండి' అనే సీఎస్ఆర్ ప్రచారం అపోలో ఫౌండేషన్ మద్దతుతో అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ విభాగం వైస్ ఛైర్పర్సన్ ఉపాసనా కామినేని కొణిదెల చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఫ్యూజీఫిల్మ్ ఇండియా ఎండీ కోజి వాడా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్పై అవగాహన కల్పించి, దాన్ని త్వరగా గుర్తించాల్సిన అవసరంపై ఈ ప్రచారం ప్రధానంగా దృష్టి సారిస్తుందన్నారు. ఈ ప్రచారం దేశంలోని 24 నగరాల్లో 1.5 లక్షల మంది మహిళలను చేరుకుంటుందని తెలిపారు. ఈ ప్రచారం ఆరోగ్యంపై అవగాహన కలిగిన సమాజాన్ని నిర్మించడంలో ఫ్యూజీఫిల్మ్ ఇండియా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ట్రాక్టర్ రోటవెటర్ లో పడి బాలిక మృతి



చేవెళ్ల జూన్ 11(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ మండలం రాజీవ్ నగర్ కాలనీకి చెందిన మంగలి సంజీవ్ కుమార్ తండ్రి అనంతయ్య వయసు 34 సంవత్సరాలు వృత్తి బార్బర్. 10 వ తేదీన తన భార్య పాపతో కలిసి చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లిలో ఉన్న తన భార్య అక్క పద్మ పనిచేస్తున్న ఫామ్ హౌస్ కి మధ్యాహ్న సమయానికి వెళ్లారు. 11వ తేదీన ఉదయం 9 గంటల సమయంలో ఫామ్ హౌస్ లో మామిడి తోటలో గల గడ్డిని తొలగించేందుకు పద్మ భర్త సునీల్ కుమార్ (%ం 07ంజా% 2562)ట్రాక్టర్ ను రోటవెటర్ సహాయంతో దున్నుతుండగా సంజీవ దంపతులు ఇంట్లో ఉండగా ఫిర్యాదు దారుని కూతురు అక్షిత వయసు 11 సంవత్సరాలు మామిడి తోటలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ రోటవెటర్ లో పడి తీవ్రంగా గాయపడింది. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు అక్షితను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు చిన్నారిని పరీక్షించి ఆమె అప్పటికే మరణించిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధ్యాయుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరం



వనపర్తి ప్రతినిధి, జూన్ 11 (ప్రజా జ్యోతి): ఉపాధ్యాయులు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ తీసుకోవాలనీ సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఇన్చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా రామచంద్ర రావు సూచించారు. బుధవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనల మేరకు జిల్లా విద్యా, వైద్యశాఖల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఉపాధ్యాయులకు సి.బి.పి, ఆర్.బి.ఎస్, ఎల్.ఎఫ్.టి, లిపిడ్ ప్రొఫైల్, యూరిక్ యాసిడ్, క్యాల్షియం, అమాలెస్ వంటి 8 రకాల వైద్య పరీక్షలు టి.హబ్ ద్వారా ఉచితంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ తీసుకోవాలని సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచించారు. దీనితో పాటు మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల నుండి ఏ విధంగా రక్షించుకోవాలి అనే విషయాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ ఆరోగ్య శిబిరంలో జిల్లా విద్యా శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ గని, మెడికల్ ఆఫీసర్లు, జిల్లా ఎన్సిడి బృందం, పీర్లగుట్ట, గాంధీనగర్ వైద్య సిబ్బంది, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ కోర్టు కాదు రాజీ ద్వారా న్యాయం

**కొట్టుకుంటే ఒకరు గెలుస్తారు రాజీ అయితే ఇద్దరూ గెలుస్తారు.**

**లోక్ అదాలత్ చిన్న చిన్న కేసులకు శాశ్వత పరిష్కారం**

**ఈనెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్**

**కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని**

**జిల్లా ఎస్పీ డీ. జానకి.**




మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 11 : ఈ నెల 14న జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.రాజీమార్గం రాజమార్గం అంటూ కక్షలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం డబ్బులు వృధా చేసుకోవద్దని చిన్న చిన్న కేసుల విషయంలో కోర్టుల నడుమ కక్షలు పెంచుకోకుండా రాజీ మార్గాన్ని అవలంబించాలన్నారు.ఈ లోక్ అదాలత్లో రాజీ పడ్డ దగిన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు సివిల్ తగాదా కేసులు ఆస్తి విభజన కుటుంబపరమైన నిర్వహణ రోడ్డు ప్రమాదాలు చిన్న చిన్న దొంగతనాలు వైవాహిక వివాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ టౌన్ న్యూసెన్స్ బ్యాంకు రికవరీ టెలిఫోన్ బిల్లులు విద్యుత్ చౌర్యం చెక్ బౌన్స్ కేసులు మొదలైనవన్నీ పరిష్కరించవచ్చునని ఆమె తెలిపారు.కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు అనే నానుడిని ఉదహరిస్తూ ఎలాంటి కక్షలతోనూ శాశ్వత పరిష్కారం సాధ్యం కాదని రాజీ ద్వారా సత్వర న్యాయం సాధ్యమవుతుందని ఆమె అన్నారు.పోలీసు సిబ్బంది కానిస్టేబుళ్లు కోర్టు డ్యూటీలో భాగంగా ఉండి రాజీ పడదగిన కేసుల్ని గుర్తించి ఇరుపక్షాలను కౌన్సిలింగ్ ద్వారా రాజీ చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి బాధితుడు వినియోగించుకుని శాంతియుత పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని ఆమె తెలిపారు.

## పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు



**నాగర్ కర్నూల్: జూన్ 12 (ప్రజా జ్యోతి)** ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంజూరు అయిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతిపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని,నిరుపేదలు ఎవరున్నా సరే వారు ఏ పార్టీలో కొనసాగుతున్నా వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు అధైర్య పడకూడదన్నారు.నాగర్కర్నూల్ మున్సిపాలిటీని అభివృద్ధి రంగంలో ముందుకు తీసుకెళ్తానన్నారు కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణా రావు, మాజీ కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు

## భూభారతి రెవెన్యూ సదస్సులోపాల్గొన్న అదనపు కలెక్టర్



**దేవరకద్ర జూన్ 11 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మినుగో ని పల్లి గ్రామంలో బుధవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు. రైతులు ఈ రెవెన్యూ సదస్సులనుసద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య రెవెన్యూ సిబ్బంది వారు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణం



**మల్దకల్ జూన్11(ప్రజాజ్యోతి ప్రతినిధి):** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిశీలా వాసుడు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఊరేగింపుగా విగ్రహాలను కళ్యాణమండపం లో ఉంచి,కళ్యాణాన్ని వేదమంత్రాలతో అనేకమంది భక్తుల మధ్య నిర్వహించారు.ఈ పౌర్ణమికి ముగ్గురు భక్తులు గద్వాల అక్కల రమాదేవి కుటుంబ సభ్యులు,సింగిల్ విండో చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి,తిమ్మాపూర్ వాస్తవ్యులు బలిజ నాగరాజు స్వామివారి కళ్యాణం జరిపించారు.అనంతరం దేవాలయం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మాజీ కౌన్సిలర్ భీమ్సేన్ రావు,చంద్రశేఖర రావు,రమేష్ ఆచారి, మధుసూదనాచారి రవి తదితరులు పాల్గొన్నారు.సాయంత్రం ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎద్దుల పరుగు నిర్వహించి తోరణం తెంచే కార్యక్రమం నిర్వహించారు.రాత్రి ఉత్సవ విగ్రహాలతో రథోత్సవాన్ని నిర్వహించారు

# జోగులాంబ దేవస్థానాన్ని పునః వైభవంతో తీర్చిదిద్దేందుకు అన్ని విభాగాల్లో అభివృద్ధి చేపట్టాలి

### :దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్





**గద్వాల జూన్11(ప్రజాజ్యోతి ప్రతినిధి)** :శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని పునః వైభవంతో తీర్చిదిద్దేందుకు అన్ని విభాగాల్లో సమగ్ర అభివృద్ధి చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు.బుధవారం అలంపూర్ ప్రసాద్ పథకం బిల్డింగ్ లోని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధ్యక్షతన జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి,అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి,శాఖల వారీగా చర్యాచరణ ప్రణాళికలు,అభివృద్ధి కార్యక్రమాలు,ఖర్చు అంచనాలపై సమగ్రమైన చర్చ జరిపారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ మాట్లాడుతూ,అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం 5వ శక్తిపీఠంగా ప్రత్యేక ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థానం కలిగి ఉందని,ఈ పవిత్ర క్షేత్రాన్ని పునర్వైభవంతో అభివృద్ధి చేయడం అత్యవసరమని భావించి,ప్రభుత్వం ఇందుకోసం సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించిందని ఆమె పేర్కొన్నారు.ఈ అభివృద్ధి ప్రణాళికలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు.ఈ క్రమంలో,ప్రణాళిక అమలుపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ మూడు సమీక్షా సమావేశాలు నిర్వహించి,అవసరమైన చర్యలను ప్రారంభించారని తెలిపారు.అలంపూర్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి సమర్పించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి నిధుల కొరత లేనందున,అభివృద్ధి వేగంగా చేయవచ్చని తెలిపారు.మాస్టర్ ప్లాన్‌లోని పనులకు దాతలు ముందుకు వస్తారని తెలిపారు.ఇతిహాస పరంగా విలువైన ఆలయ నిర్మాణాల పరిరక్షణ,పునరుద్ధరణ కోసం ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా పూర్తి స్థాయి సహకారం అందించనున్నదని తెలిపారు.ఆలయ ప్రాంగణంలోని మ్యూజియాన్నిఆధునీకరించడంలో కూడా తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అన్నదాన సత్రంను వారం లోపల ప్రారంభించాలని ఈ.ఓ కు ఆదేశించారు.2028లో జరగనున్న కృష్ణా నది పుష్కరాల నాటికి పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.అభివృద్ధికి సంబంధించి అన్ని పనులు సకాలంలో పూర్తయ్యేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నారు.అమ్మవారితో ప్రతి ఒక్కరికీ ఉన్న భక్తి సంబంధం ఈ ప్రణాళిక విజయానికి మార్గదర్శకమవుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.ఆలయ ప్రాముఖ్యతను ప్రతిబింబించే విధంగా,ఇది ఆధ్యాత్మికతతో పాటు చారిత్రకంగా కూడా విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ అలంపూర్ శక్తిపీఠంగా గొప్ప ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతమని,ఇక్కడి జోగులాంబ దేవస్థానాన్ని దేశానికే ఆదర్శంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.ఉమ్మడి మాహబూబ్‌నగర్ జిల్లాలో ప్రసిద్ధి చెందిన జోగులాంబ ఆలయానికి పూర్తిస్థాయిలో అభివృద్ధి అవసరమని తెలిపారు.ఈ ప్రణాళికకు జిల్లా కలెక్టర్ ఇప్పటికే మూడు సమీక్ష సమావేశాలు నిర్వహించారని తెలిపారు. జోగులాంబ ఆలయం జాతీయ రహదారి పరిధిలో ఉండటంతో, గద్వాల నుంచి ఆలంపూర్ వరకు రోడ్‌సైడ్‌లో ఆర్చులు,అవెన్యూవ్ ప్లాంటేషన్,సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.జడ్చర్ల నుంచి ఆలయానికి వచ్చే మార్గంలో ఈ సూచికల ఏర్పాటుతో భక్తులకు స్పష్టమైన దిశానిర్దేశం కలుగుతుందన్నారు.ఆలయం వద్ద శుభ్రమైన వాతావరణం,బస్ స్టాండ్, సౌకర్యవంతమైన గదులు,శుద్ధమైన ఆహారం,పార్కింగ్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలంపూర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ మంచి సూచనగా భావిస్తున్నట్టు పేర్కొంటూ, ఆ పనులు వచ్చే రెండు మూడు నెలల్లో పూర్తి అయ్యే అవకాశముందని తెలిపారు. ఆలయ నిర్మాణ శైలిని దృష్టిలో ఉంచుకొని అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం ఎటువంటి వెనుకడుగు వేయదని, అవసరమైనంత మేరకు పూర్తిగా మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.అలంపూర్ శాసన సభ్యులు విజయుడు అలంపూర్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తవ్వాలని, వచ్చే పుష్కరాల నాటికి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఆలయ ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు తప్పనిసరి అని, భక్తుల సౌకర్యార్థం ప్రసాద్ పథకాన్ని త్వరలో ప్రారంభించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ మాట్లాడుతూ,అలంపూర్ అభివృద్ధిపై ఇప్పటివరకు పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించామని,అన్ని సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆలంపూర్ జోగులాంబ దేవస్థానం,పాపినాశి, సంగమేశ్వర ఆలయాలలో క్షేత్రస్థాయి సందర్శనలు నిర్వహించామని తెలిపారు.ఈ నేపథ్యంలో కమిటీని ఏర్పాటు చేసి,సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు వివరించారు.ఈ సందర్భంగా పిపిటి ప్రజెంటేషన్ ద్వారా ఆలయ అభివృద్ధికై చేపట్టాల్సిన పనులను వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి,అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప,ఆర్డీవో అలివేలు, ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, టెంపుల్ డిజైనర్ గోవింద హరి, స్థపతి వాలినాయగం, ఎండోమెంట్స్ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి,రాష్ట్ర టూరిజం శాఖ ఎస్.ఈ సరిత,ఈ.ఓ పురేందర్, ఆర్ అండ్ బి ,పబ్లిక్ హెల్త్ ,మిషన్ భగీరథ,టూరిజం,పునరావస్థ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత కేంద్ర అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మంత్రిని కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 11 (ప్రజా జ్యోతి):**కర్ణాటక రాష్ట్ర చిన్న నీటిపారుదల సైన్స్, టెక్నాలజీ శాఖ మంత్రి బోసురాజును నూతన మంత్రి వాకిటి శ్రీహరి కుటుంబసభ్యులతో కలిసి రాయచూరు జిల్లా కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున వారి స్వగృహానికి వెళ్లి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపి విశ్వాసాన్ని తెలుపుకున్నారు. నూతన మంత్రి వాకిటి శ్రీహరికి మంత్రి బోసురాజు కర్ణాటక సంప్రదాయ సిద్ధమైన పట్టతో తయారు చేసిన శిరస్తాణాని (టిఫి)తలపై అలంకరించి సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రాజకీయ పరంగా అన్ని రకాల సహకారం అందించిన కర్ణాటక రాష్ట్ర మంత్రి బోసురాజు ను కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ర్టీ నాయకులు ఆనంద్ గౌడ్,శివ రాంరెడ్డి,చెన్నయ్య సాగర్,రవి కుమార్, ఆనంద్ రాయిచూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి సదస్సులు భూసమస్యల పరిష్కారానికి మార్గం

**:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**



గద్వాల జూన్11(ప్రజాజ్యోతి ప్రతినిధి): భూ భారతి సదస్సులు భూ సమస్యల పరిష్కారానికి ఉపయోగకరమని,ప్రజలు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.బుధవారం ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతుల భూ సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్,వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు.అధికారులు దరఖాస్తుల స్వీకరణ విధానం,అందజేస్తున్న రశీదుల పరంగా ఏవైనా లోపాలున్నాయా అన్న విషయాలను సమీక్షిం చారు.ఏ సమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయన్న అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు.దరఖాస్తు ఫారాల్లో ఏవీ ఖాళీగా ఉండకూడదని,ప్రతి కాలమూ పూర్తి సమాచారంతో పూరించాలని అన్నారు.దరఖాస్తుదారుడి పూర్తి ఆన్‌లైన్ దరఖాస్తును పరిశీలించి,ఎంట్రీ ప్రక్రియ ఎలా జరుగుతోందో చూశారు.అధికారులను రోజూ అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి,అప్డేట్ చేయాలని అన్నారు.జూన్ 3 నుండి 20 వరకు జిల్లాలో భూ భారతి కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారని చెప్పారు.రైతులు తమ భూ సమస్యల వివరాలతో సంబంధిత ఫారాలను నింపి సమర్పించాలని సూచించారు.భూమి సంబంధిత సమస్యల పరిష్కారంలో ఏ దశలోనైనా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని,ఫారాల స్వీకరణ నుండి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.అర్జీలు సమర్పించేందుకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ భారతి సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ అలివేలు,తహసీల్దార్ ప్రభాకర్,రెవిన్యూ సిబ్బంది,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ శ్రీ జోగులాంబ దేవస్థానాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్



గద్వాల జూన్(ప్రజాజ్యోతి ప్రతినిధి): బుధవారం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ లతో కలిసి,దేవదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్య సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మరియు శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు పౌరాణిక సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.విఘ్నేశ్వర పూజ కూడా చేశారు.అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని,అమ్మవారికి విశిష్ట పూజలు అర్పించారు.ఈ పూజా కార్యక్రమాలన్నీ సంప్రదాయ పద్ధతిలో,నిత్య దేవదర్శన నియమాల ప్రకారం నిర్వహించబడ్డాయి.కార్యక్రమ ముగింపులో ఆలయ అర్చకులు అమ్మవారి కటాక్షం సూచించే శేష వస్త్రాలను,పవిత్ర ప్రసాదాన్ని అందజేసి అతిథులకు ఆశీర్వాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,అలంపూర్ మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్,ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి,అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప,ఆర్డీవో అలివేలు, ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి,టెంపుల్ డిజైనర్ గోవింద హరి,ఈ.ఓ.పురేందర్, తహసీల్దార్ మంజుల,మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్,స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 10 వేలు ఇవ్వాలి సిఐటియు



(ప్రజా జ్యోతి) వంగూరు జూన్ 11 అనేక ఇబ్బందులకు గురి అవుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 10000 ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆయన బుధవారం వంగూరు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి మండల విద్యాధికారి మురళీ మనోహర చారి సమస్యతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు అనంతరం శివరాములు మాట్లాడుతూ దాదాపు 27 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలమైనయని ఆయన విమర్శించారు సంవత్సరాల తరబడి పోరాటాలు చేసిన 1000 రూపాయల నుండి 2000 పెంచి చేతులు దులుపుకున్నయని అన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆయన ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన కోరారు పెండింగ్ బిల్లు అందజేయాలని కనీస వేతనం 10000 ఇవ్వాలని అక్షయపాత్రులంటే స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనాన్ని అప్పచెప్పకూడదని గుడ్డుకు బడ్జెట్లో డబ్బులు కేటాయించి అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లుగా సరుకులు సరఫరా చేయాలని గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందజేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం సామాజిక భద్రత కల్పించాలని సంవత్సరానికి రెండు జతల బట్టలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల కార్యదర్శి తిరుపతయ్య మండల నాయకులను యాదమ్మ కలమ్మ అలివేల లక్ష్మమ్మ పద్మమ్మ బాలేశ్వరమ్మ రమణమ్మ అలేఖ్య మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బడుల్లోనే పిల్లలకు గట్టి పునాదులు

**తపస్ బడిబాట ప్రచార రథం అభినందనీయం: మంత్రి వాకిటి శ్రీహరి**




మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 11 (ప్రజా జ్యోతి): ప్రచార రథం ద్వారా బడిబాట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణ పేట జిల్లా శాఖా కృషిని రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను కింది స్థాయిలో అందరికీ చేర్చాలని, వెనుకబడిన వర్గాలను సైతం విద్య ద్వారా ఉన్నత స్థితికి చేర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. విభిన్నమైన ఆలోచనతో ప్రభుత్వ బడులకు ప్రవేశాలను పెంచే ప్రయత్నం ఎంతో మెచ్చుకోదగినదని అన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ,మక్తల్ మండల అధ్యక్షులు రవీందర్ ఆధ్వర్యంలో మంత్రిగారిని పూల మొక్కతో సత్కరించి, నోటు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు గురు రాజారావు, భీమిరెడ్డి, నాగార్జున, రాకేష్, పురుషోత్తం, నర్సిరెడ్డి, వెంకట్రాములు, శివశంకర్, శ్రీనివాస్ రావు, రవీందర్ రెడ్డి, రాజా ఆంజనేయులు, జగదీష్,రామాంజనేయులు, డి రవీందర్ రెడ్డి ,రఘు రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ పాస్ చార్జీల పెంపు ఆలోచనను విరమించుకోవాలి

**:ఏబీవీపీ**

**బస్ టికెట్ మరియు బస్ పాస్ ఛార్జీలను తగ్గించాలి**




మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 11 (ప్రజా జ్యోతి): విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఆలోచనలను తక్షణమే విరమించుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎబివిపి నాయకులు నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో ముఖ్యకార్యకర్తలతో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా రవాణాలో ప్రయాణిస్తూ చదువుకునే విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ చార్జీల ధరలు అధికంగా ఉన్నాయని గుర్తు చేశారు. మళ్ళీ చార్జీలను పెంచాలని చూడటం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడమేనని అభిప్రాయపడ్డారు. మహిళలకు ఉచిత బస్ కారణంగా సరిపడ బస్సులు లేకుండా విద్యార్థులు తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఫుట్ బోర్డ్ ప్రయాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సరిపడ బస్సులు నడపడం చేతకాని అధికారులు బస్ పాస్ చార్జీలు మాత్రం పెంచడానికి సిద్ధం అవుతున్నారని దుయ్యబట్టారు. విద్యార్థులు ఎక్కువ ప్రయాణించే మార్గాల్లో బస్సుల సంఖ్యను పెంచాలని ఏబీవీపీ గతంలో డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు హామీ కారణంగా వస్తున్న నష్టాన్ని భర్తీ చేసేందుకు విద్యార్థులపై భారం మోపుతోందని ఆరోపించారు. అధికారులు బస్ పాస్ ఛార్జీలు పెంచాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు సందీప్ ,నవీన్,నాని, నిహాల్ తదితరులు పాల్గొన్నారు

## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తానా



**నాగర్ కర్నూల్ : జూన్ 11ప్రజా జ్యోతి** జూన్ 14, 2025 రోజు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ గురించి పోలీస్ అఫీషియల్స్ తో జిల్లా కోర్టు ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నసీమ్ సుల్తానా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాజీ అవదగు క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు,పెట్టి కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు,ఎక్సైజ్ కేసులు,ఎలక్ట్రిసిటీ కేసులు సాధ్యమైనంత వరకు ఇరుపక్షాలతో రాజీ కుదిర్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు సెటిల్ అయితే ఇరూపక్షాలు సుఖ సంతోషాలతో జీవిస్తాయని లోక్ అదాలత్ ద్వారా అప్పీలు లేని తీర్పును పొంది సమయాభావం,ఖర్చు ఆదా అవుతాయని అన్నారు.భూములకు సంబంధించిన సివిల్ కేసులు పరిష్కరించుకుంటే కోర్టు ఫీజు వాపస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంలో సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీ నిధి,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవికుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కనకయ్య గౌడ్,సబ్ ఇన్స్పెక్టర్ తిమ్మాజీపేట హరికృష్ణ రెడ్డి,ఆరు పోలీస్ స్టేషన్ల కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి, జూన్ 11 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా ఏదుల మండలంలోని రేకులపల్లి గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూలు ప్రకారం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, భూ సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవాలని సూచించారు. భూ సమస్యలు ఏమున్నా నిర్ణీత ప్రొఫార్మాలో పూరించి అధికారులకు ఇవ్వాలని సూచించారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ డేటా ఎంట్రీని ఎప్పటికప్పుడు చేయాలనీ ఆదేశించారు. అంతేకాకుండా, నోటీసులు సకాలంలో అందజేసి, గడువులోగా అన్ని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా, రైతులకు దరఖాస్తులు నింపడంలో సూచనలు ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# తాటికుంటలో అమ్మ మాట అంగన్వాడి బాట



**మల్దకల్ జూన్11(ప్రజాజ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో 1,2,3 అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో అంగనవాడి టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిడబ్ల్యుఓ సునంద హాజరయ్యారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ,మూడేండ్లకు పైబడిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు.గోడలపై రంగురంగుల అందమైన చిత్రాలు ఆకట్టుకునే ఆట బొమ్మలతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్లేస్కూళ్లను తలపిస్తున్నాయి.చిన్నారులకు పౌష్టికాహారంతోపాటు ఆటాపాటలతో చదువు కూడా అందుతున్నది .ప్రైవేటు,కార్పొరేట్ ప్లేస్కూళ్లలో నర్సరీ,ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కల్పించే సౌకర్యాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ సమకూర్చుతు న్నది.దీంతో చిన్నారులు ఆడుతూపాడుతూ చదువుకుంటున్నారు.గ్రామ ప్రజలు టీచర్లకు సహకరించి ప్రతి ఒక్కరు మీ పిల్లలను అంగన్వాడి స్కూల్ లోకి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి,అంగన్వాడి టీచర్స్ మంజుల,

లక్ష్మీ నారాయణమ్మ,అనంత,ఆయా అరిఫా లైఫ్ చేంజ్ ఫౌండేషన్ పరిశరాముదు,స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు,

టీచర్స్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



**దేవరకద్ర జూన్ 11 (ప్రజా జ్యోతి )** దేవరకద్ర మండల కేంద్రంలో బుధవారము ప్రజలు రైతన్నలు ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఇండ్లను శుభ్రం చేసుకొని మామిడి తోరణాలు ఏర్పాటు చేశారు. మహిళలు కొత్త బట్టలు ధరించి దగ్గరలో ఉన్న దేవాలయం కెళ్ళి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రైతులుకూడా ఏరువాక పౌర్ణమి సందర్భంగా కొత్త బట్టలు ధరించి ఎద్దుల బండ్లను రంగురంగులతో అలంకరణ చేశారు. తదుపరి సాయంత్రం స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఉన్న ఏరువాక తాడుకు ప్రత్యేక పూజలు చేసి ఎద్దుల బండ్లతో ఏరువాక తాడును తెంపేందుకు రైతులు పోటాపోటీగా ఎద్దుల బండ్లను పరిగెత్తించారు. తదుపరి ఏరువాకతాడును తెంపిన రైతుకు నాయకులు బహుమతులు అందజేశారు. ఏరువాక తాడు చూసేందుకు ప్రజలు మహిళలు పిల్లలు యువకులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కూడా ప్రజలు రైతులు ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవన్నసాగర్ వెంకట రాములు నాగిరెడ్డి కృష్ణంరాజు రామస్వామి సత్యనారాయణ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు

## మఖ్తల్ లో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 11 (ప్రజా జ్యోతి):** బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ విభాగానికి చెందిన ఐసిపిఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్) మరియు చైల్డ్ హెల్ప్ లైన్ (1098) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా లీగల్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ చిన్నపిల్లలను బిక్షాటనకు పంపించడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు లేదా పెద్దలు పిల్లలను ఏ విధంగా రక్షించాలి, వారి హక్కులు ఏమిటన్న విషయాలపై స్పష్టమైన వివరాలు ఇచ్చారు. పిల్లలు బిక్షాటన, శారీరక శ్రమ, బాల్యవివాహాల వంటి దారుణ పరిస్థితుల నుండి దూరంగా ఉండాలి అని హెచ్చరించారు.

అలాగే చైల్డ్ కౌన్సిలర్ విద్యా రాణి మాట్లాడుతూ చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు సరైన ఆహారం తీసుకోవాలి, రోజూ స్కూల్‌కు వెళ్లాలి, శుభ్రత పాటించాలి అని సూచించారు. పిల్లలెవరైనా వేధింపులు లేదా సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు తక్షణమే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని, అవసరమైన సాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైల్డ్ ప్రొటెక్షన్ గురించి అవగాహన పెరిగేలా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎల్సిపిఓ కవిత లీగల్ కాంప్లయిన్స్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు చైల్డ్ కౌన్సిలర్ విద్యా రాణి పాల్గొన్నారు.